

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 25 సెప్టెంబర్ 2025





## గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

### జిల్లా ఎస్.పి తుషార్ డూడి

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ తుషార్ డూడి బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మిగతా 2లో..











### శ్రీవారికి రూ.3.86 కోట్లు విలువైన

## స్వర్ణ యజ్ఞోపవీతం విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి విశాఖపట్నం చెందిన హిందుస్థాన్ ఎంటర్ప్రైజ్ ఎండీ శ్రీ పువ్వాడ మస్తాన్ రావు, శ్రీమతి కుంకుమ రేఖ దంపతులు రూ.3.86 కోట్లు విలువైన స్వర్ణ యజ్ఞోపవీతంను బుధవారం విరాళంగా అందజేశారు. వజ్రాలతో పొదిగిన ఈ స్వర్ణ యజ్ఞోపవీతం 3.860 కేజీల బంగారంతో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడింది. ఈ మేరకు దాతలు ఈ కానుకను శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకి అందజేశారు. చైర్మన్ దాతలను అభినందించి, శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మీ, శ్రీ భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ నరేష్ కుమార్, శాంతారామ్ పాల్గొన్నారు.

## పెద్దశేష వాహనంపై శ్రీవారు





## వెంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి



**తిరుమల, మేజర్ న్యూస్:** సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , భువనేశ్వరమ్మ దంపతులు తిరుమల వెంకటేశ్వర స్వామికి బుధవారం రాత్రి పట్టు వస్త్రాలను సమర్పించారు. భేడి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు టీటీడీ చైర్మన్ బిఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోని ధ్వజస్తంభానికి చంద్రబాబు దంపతులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దంపతులు మ్రొక్కులు తీర్చుకొని శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, టిటిడి పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం

## మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ జిల్లాలో గంజాయి పై ఉక్కు పాదం మోపుతామని గంజాయిని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలలు,కాలేజీల వద్ద 100 నుండి 500 మీటర్ల వరకు ఉన్న అన్ని షాపులపై మరింత నిఘా ఏర్పాటు చేస్తామని,బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడుతూ వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు తగు సూచనలు చేసారు.అనంతరం స్టేషన్ సిబ్బంది తో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. పోలీసు స్టేషన్ సిబ్బంది కి సంబంధించిన సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.వారి సమస్య లను పరిశీలించి సత్వరమే పరిష్కారం చేస్తానని సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు సీఐ,సుబ్బారాయుడు, ఎస్.బి.ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, పుంగనూరు ఎస్.ఐ.హరి ప్రసాద్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



**చౌడేపల్లి రూరల్, మేజర్ న్యూస్:** ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులు అధ్యాపకులచే కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో శుభ్రత పరిశుభ్రతను పాటించారు. ఆరోగ్య కేంద్రంలోని పిచ్చి మొక్కలను దిబ్బలను తొలగించారు. ఎన్ఎస్ఎస్ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయప్రకాష్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నందమూరి బాలకృష్ణతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా విరామ సమయంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాజరాజేశ్వరిదేవిగా దర్శనమిచ్చిన శ్రీ చౌడేశ్వరి దేవి





**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండలంలోని చదళ్ల గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి విజయదశమి ఉత్సవాలలో మూడవరోజు బుధవారం శ్రీ రాజరాజేశ్వరి అలంకరణలో దర్శనమిచ్చారు. వేణుగోపాల్‌రెడ్డి, ఉషశ్రీ దంపతుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి పూజలు హోమాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు పంచగవ్యాలతో హోమ క్రతువులకు నైవేద్యం సమర్పించారు. ఎన్ వి ఆర్ ట్రస్ట్ సభ్యులుమధ్యాహ్నం అమ్మవారి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఎన్.వి.ఆర్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఎన్ వి ఆర్ ట్రస్ట్ అధినేత జనసేన నేత ఆలయ ధర్మకర్త వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు జిల్లా నుంచి అనేక జట్లు పోటీలో పాల్గొన్నాయి.

## వైసీపీ నేత వాసుదేవ నాయుడుని సన్మానించిన చింతా రాజేంద్ర



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియమితులైన చింతా రాజేంద్ర చిత్తూరు వైసిపి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు బుధవారం ఘనంగా సన్మానించారు. తనకు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా రావడానికి కృషి చేసిన ఉన్నం వాసుదేవ నాయుడునీ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మూరు సురేష్, గంధం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ జియో ట్యాగ్ – భక్తుల భద్రత కోసం కొత్త అడుగు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రక్షణ, సౌకర్యం కోసం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీసులు జియో ట్యాగ్ బుధవారం ఉదయం నుండి వినియోగంలోకి తీసుకువచ్చారు.డిజిటల్ జియో ట్యాగ్ సహాయంతో భక్తుల స్థానం (రియల్ టైమ్)లో గుర్తించడం సాధ్యం అవుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, సీనియర్ సిటిజన్లు తప్పిపోవడం వంటి సందర్భాల్లో త్వరితగతిన వారిని కనుగొనవచ్చు.బుధవారం ఉదయం నలుగురు సీనియర్ సిటిజన్లు తప్పిపోయిన ఘటనలో, సంబంధిత జియో టాక్ ద్వారా పోలీసులు వారిని తక్షణమే గుర్తించి, వారి బంధువులకు సురక్షితంగా అప్పగించారు. తప్పిపోయిన భక్తులు తిరిగి తమ బంధువులను కలుసుకోవడంతో అపార ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు పోలీసులు చూపిన స్పందనకు, జిల్లా ఎస్పీ ముందుచూపుకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎస్పీ సందేశం..** భక్తుల భద్రత మా మొదటి ప్రాధాన్యం. ఆధునిక సాంకేతికతను వినియోగించి ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శన అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము.” అని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు.

**ప్రత్యేక సూచనలు...** బ్రహ్మోత్సవాల సమయంలో పెద్దవారు, చిన్న పిల్లలు తప్పి పోకుండా జాగ్రత్త వహించాలి. తప్పిపోయిన సంఘటనలు ఎదురైన వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ సిబ్బందిని సంప్రదించాలి. పోలీస్ శాఖ అందిస్తున్న సదుపాయాలను భక్తులు వినియోగించుకోవాలి.

# ప్రజల పట్ల స్నేహభావంగా మెలగండి

### వైద్య శాఖ డి.సి.హెచ్ అధికారిని పద్మజ



**పెనుమూరు, మేజర్ న్యూస్:** ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగుల పట్ల ప్రజల పట్ల వైద్యాధికారుల స్నేహభావంగా మెలగాలని జిల్లా వైద్య శాఖ డి సి హెచ్ అధికారిని పద్మజ అన్నారు. బుధవారం పెనుమూరులోని సామాజిక ఆరోగ్య ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతంలో 50 పడగలు ఆసుపత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం వైద్యాధికారులచే ప్రతిరోజు ఆరోగ్య కేంద్రానికి ఎంతమంది రోగులు వస్తున్నారు ఓపి ఎంతవరకు నమోదు అవుతున్నాను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యశాల అందించాలని సూచించారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రీధర్ బాబు, హెడ్ నర్స్ నిర్మలాదేవి, సీనియర్ ఫార్మసీ అధికారి ఇర్షాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలి: వైసీపీ నేతల వినతి





**శాంతిపురం మేజర్ న్యూస్** చిత్తూరు జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షులు కే కోదండ రెడ్డి మరియు మండల నాయకులు మండలం లో ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలని కోరుతూ ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ మరియు తాసిల్దార్ శివయ్య కు వినతి పత్రం అందించారు.మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి, కాలువ, బస్ స్టేషన్ ఆక్రమణల తొలగింపు చర్యలు తీసుకొంటున్న చర్యలను స్వాగతిస్తున్నట్టు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు మీరు, మీ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ చర్యలు ఎలాంటి వివక్ష లేకుండా చట్టబద్దంగా సాగుతాయని ఆశిస్తాము అని ఇదే క్రమంలో మరిన్ని అంశాలలో స్పష్టత ఇవ్వాలని కోరారు.డొంకుమానిపల్లి రెవెన్యూలోని సర్వే నెంబర్ 92/2లోని 2.08 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుంచి విడిపించి, ప్రభుత్వ-ప్రజా అవసరాలకు వినియోగించాలని,కెనమాకులపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 124లోని 7.24 ఎకరాల చెరువు భూమిని పూర్తిగా సర్వే చేసి మొత్తం ఆక్రమణలను తొలగించటంతో పాటు దానిచుట్టూ ట్రెంచి తవ్వించాలని,పలువురు మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నట్టు స్థానికంగా చర్చ జరుగుతుందని ఈ విషయాలపై నిజా నిజాలను నిర్ధారణ చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని,మండల కేంద్రం చుట్టూ ఉన్న ప్రభుత్వ, అసైన్డ్ భూముల కేటాయింపు... యాజమాన్య బదలాయింపు పై ప్రభుత్వ ఆంక్షలు ఉన్నా యదేశ్చగా ఆయా భూములు చేతులు మారుతూ, నిర్మాణాలు సాగుతున్నాయి. వీటిపై గతంలో ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దండపాని పలువురు నేతలు మురళీమోహన్ రెడ్డి ఆనంద్ రెడ్డి భాస్కర్ ప్రభాకర్ రెడ్డి కృష్ణ వైయస్సార్ నాయకులు పాల్గొన్నారు.

# గాయత్రిదేవి అలంకారములో శ్రీశక్తి చాముండేశ్వరీదేవి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలము తుమ్మలగుంట క్రాస్ రోడ్డు యల్ ఎస్ నగర్ కాలని వద్ద గల శ్రీశక్తి చాముండేశ్వరి దేవి దేవాలయములో బుధవారము ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకము, అలంకారము,హోమం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము నిర్వహించడమైనది గాయత్రీ దేవి అలంకారంలో శ్రీ శక్తి చాముండేశ్వరి దేవి దర్శనమిచ్చారు. ఈ యొక్క కార్యక్రమాలకు ఉభయదారులుగా డి.రాజేశ్వరి, డి.వీణా, మంగారి. జయచంద్రా రెడి, యం.జయలక్ష్మీ ,ఉభయ దారులుగా కార్యక్రమములు నిర్వహించడమైనది. కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా కన్స్యూమర్ కోర్ట్ జడ్జ్ స్నేహ లతా ,మబ్బు దేవనారాయణరెడ్డి బిజెపి చంద్రగిరి నియోజకవర్గం ఇన్చార్జీ యం.పురుషోత్తం నాయుడు దంపతులు, లాయర్ వెంకట్ విచ్చేసి అమ్మ వారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ మర్యాద లతో తీర్థ, ప్రసాదములు అందించడమైనది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు.ఉభయ దారులకు ముఖ్య అతిథులకు ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలకడమైనది. ఉభయ దారులకు,అతిథులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి వారికి అమ్మ వారి తీర్థ ప్రసాదములు, అమ్మ వారి చీర,అమ్మవారి పోటోలు, బహుకరించి,ఘనంగా సత్కారములు చేయడమైనది.మరియు భక్తులకు ఏర్పాట్లు అన్ని ఆలయ ధర్మకర్త బిరుదాల భాస్కర్ రెడ్డి దగ్గర ఉండి ఏర్పాట్లు చేయడమైనది.ఈ కార్యక్రములో ఆలయ ధర్మకర్త, ఆలయ పురోహితులు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సమీకృత వ్యవసాయంతోనే రైతుకు ఆదాయం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమీకృత వ్యవసాయ విధానాలను పాటించటం ద్వారానే రైతుకు ఆదాయ మార్గాలు అధికంగా ఉంటాయని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, విస్తరణ శాస్త్రవేత్త రాము కుమార్ తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ చిత్తూరు వారి సహకారంతో బుధవారం తిరుపతిలోని రాస్ సేవా నిలయంలో సమీకృత వ్యవసాయ విధానంపై రైతు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. చిన్న సన్నకారు రైతులు తమకు ఉన్న వ్యవసాయ భూమిలో ఒకే పంట వేయటం ద్వారా సరైన మార్కెట్ ధరలు లేనప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమీకృత వ్యవసాయ విధానంలో తనకు ఉన్న పొలంలో కొంతభాగం ఆహార పంటలలో కొంతభాగం ఉద్యాన, పశుగ్రాస పంటలు సాగు చేసుకొని, వ్యవసాయంతో పాటు పశుపోషణ, గొర్రెల, కోళ్ళ, పొట్టేళ్ళ, చేపల పెంపకం రంగాలలో దృష్టి పెట్టడం ద్వారా ఒక పంటలో నష్టపోయినా ఇంకొక పంటలో ఆదాయం ఉండగలరని తెలిపారు. రాస్ ప్రాజెక్ట్ సిబ్బంది కరుణాకర్, సి.వి.నాయుడు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వివిధ వర్గాల వారికి రాస్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్ల మండలాల నుండి 50 మంది రైతులు పాల్గొన్నారు.

# వెక్టరైజేషన్ ప్రక్రియ సకాలంలో పూర్తిచేయాలి

**-డీపిఓ సుధాకర్ రావు**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుచున్న డ్రైవ్ స్వామిత్వ వెక్టరైజేషన్ స్పెషల్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రావు పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు సర్వేయర్లకు వెక్టరైజేషన్ ప్రక్రియ జాగ్రత్తగా కాలయాపన లేకుండా సకాలంలో పూర్తిచేయాలని డిపిఓ ఆదేశించారు. ప్రత్యేకంగా ఈ ఆన్లైన్ కార్యక్రమం కోసం సర్వేయర్లకు విధులు కేటాయించడం జరిగిందని అందువల్ల పూర్తిగా సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు ఈ కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. పెద్దపంజాణి మండలంలో స్వామిత్వ కార్యక్రమం కోసం 15 మంది సర్వేయర్లకు విధులు కేటాయిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని,స్వామిత్వ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలాజీ, డిప్యూటీ ఎంపిడీఓ శారదాదేవి మరియు పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఐచర్ బోల్తా... ఇద్దరికి గాయాలు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి -మదనపల్లి జాతీయ రహదారిలో భాకరాపేట ఘాట్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఘాట్ రోడ్డులో ఈచర్ వాహనం అదుపుతప్పి లోయలో పడింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి పీలేరు మదనపల్లి జాతీయ రహదారులో చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్ రోడ్డులో ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పి లోయలో పడిన ఈచర్ వాహనం పడడంతో డ్రైవర్ వంశీ,, క్లీనర్ శ్యామ్ లకు తీవ్రగాయాలు అయ్యాయి. అనంతపురం నుంచి దోసకాయల లోడ్‌తో తిరుపతికి వస్తుండగా ఘటన జరిగింది. గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రూయా ఆస్పత్రికి తరలించారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నపూర్ణాదేవి అలంకారంలో వైష్ణవి దుర్గాదేవి



**కోట, మేజర్‌న్యూస్:** కోట గ్రామంలోని గ్రామదేవత శ్రీ కోటమ్మతల్లి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో వెలసియున్న శ్రీ వైష్ణవి దుర్గాదేవి అమ్మవారి ఆలయంలోని శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీ వైష్ణవి దేవి అమ్మవారు బుధవారం భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కోటమ్మ తల్లి ఆలయ ధర్మకర్త నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి,కవిత దంపతుల ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. మూడవరోజు అమ్మవారికి శ్రీ అన్నపూర్ణ అష్టోత్తర శతనామ కుంకుమార్చన, నవావరణ అర్చన కార్యక్రమాలు జరిగాయి.

# మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రభుత్వ సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెడతానని వాకాడు ఎంపీడీవో సాయిప్రసాద్ అన్నారు. బుధవారం నూతన ఎంపీడీవో గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం నుంచి సాధారణ బదిలీపై వాకాడుకు వచ్చానని అన్నారు, గతంలో కొడవలూరు,దుత్తలూరు మండలాల ఎంపీడీవో గా పనిచేశానన్నారు, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటానని, పి ఫోర్ సర్వే లో జిల్లా స్థాయిలో వాకాడు మండలమును ప్రథమ స్థానంలో వచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

# జిల్లా సచివాలయంలో రూ.7 లక్షల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవలు జరగాలి**
**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**






**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవలు జరగాలని, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయం ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఓ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ లాయన్స్ క్లబ్ గవర్నర్ అశ్వత నారాయణ, దాత సివి భానుమూర్తిరెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె.మోహన్ కుమార్, ఏఓ వాసుదేవన్, లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ చంద్ర శేఖర్ రెడ్డి, సభ్యులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అదే విధంగా కలెక్టరేట్ ప్రాంగణంలో రూ. 7 లక్షల విలువ గల ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జిల్లా సచివాలయానికి ప్రతి సోమవారం సుమారు 300 నుండి 400 మంది అర్జీ దారులు సుదూర ప్రాంతాల నుండి వస్తారని, వీరికి ఈ ఆర్‌ఓ ప్లాంట్ ద్వారా ఉచితంగా మంచి నీటి సరఫరా ఇవ్వగలమన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆర్‌ఓ ప్లాంట్ ను నిర్వహించడానికి, శుభ్రం చేయడానికి, ఇతర అవసరాల కోసం సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు. చిన్న పిల్లలకు ఉచితంగా మరియు పెద్దవారికి నామమాత్రపు ఖర్చు తో కంటి పరీక్షలు, కళ్లజోళ్ళ పంపిణీకి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరగా తప్పక సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున దాదాపు 3000 మంది అర్హుల జాబితాను సైతం అందించడం జరుగుతుందన్నారు. ఆర్‌ఓ ప్లాంట్ దాత సివి భానుమూర్తి మాట్లాడుతూ జిల్లా సచివాలయంలో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటుకు కోరిన వెంటనే స్థలం కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహణకు ఒక లక్ష రూపాయలు లయన్స్ క్లబ్ ట్రస్ట్ కు అందించారు. కణ్ణన్ కళాశాల, పిసిఆర్ కళాశాలలో ఆర్ ఓ ప్లాంట్ లను ఏర్పాటు చేయాలని కోరారు.

# వాకాడులో పేదరిక నిర్మూలనపై సమావేశం



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 సర్వేపై మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని 1786 కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించారని తెలియజేశారు. మండలంలో పేదరిక నిర్మూలన చేయడమే పి4 ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్, ఎమ్మార్వో సయ్యద్ ఇక్బాల్ ఏవో శ్రీనివాసులు డిప్యూటీ ఎంపీడీవో సురేష్ ట్రైనింగ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ హుస్సేన్ బాషా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీకాంతమ్మకు టీడీపీ నాయకులు నివాళులు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కమ్మవారిపాలెం గ్రామంలో తెలుగుదేవం నాయకుడు వేమసాని గజేంద్రనాయుడు తల్లి లక్ష్మీకాంతమ్మ మృతి పట్ల తెలుగుదేశం నాయకులు సంతాపం తెలిపారు. బుధవారం ఉదయం తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, పెనుబోలు జానకిరామ్ రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు మేకల కుమార్ ఆమె భౌతిక కాయానికి పూలమాల నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటంబ సభ్యలకు సంతాపం తెలియచేశారు.

# నెలబల్లి రెట్టపల్లి గ్రామంలో స్వస్థ్ నారీ సశస్త్ అభియాన్



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెలబల్లిరెట్టపల్లి గ్రామంలో స్వస్త్ స్వశక్త్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్వస్త్ నారీ స్వశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిల్లకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తేజోవతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రమాదకర వ్యాధులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. బాల్య వివాహాల కారణంగా వచ్చే అనర్ధాలను వివరించారు. బాల్య వివాహాలు, మత్తు పదార్ధాల వినియోగంపై మహిళలు, చిన్నారులు తమ నివాసాల్లోని పురుషులకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యాన్సర్ వ్యాధి, బాల్య వివాహాలు, టిబి, మద్యపానం,తదితర అంశాలపై అవగాహన కల్పిందం జరిగింది. ఐసిడిఎస్ సూపర్ వైజర్లు రేణుకమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు మస్తానమ్మ, లీలావతి, ధనమ్మ, తేజవతి, శ్యామల, నాగభూషణమ్మ, మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్ రవి, అన్నపూర్ణమ్మ, ఆశా కార్యకర్తలు సుబ్బమ్మ, రమణమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో సమస్యలపై వినతి



**గూడూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ లేబర్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలసి పట్టణంలోని సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ కోరారు. బుధవారం శాసనసభ సమావేశాల విరామ సమయంలో సచివాలయంలోని కమిషనర్ కార్యాలయంకు వెళ్లిన ఎంఎల్ఏ ఆయన దృష్టికి సమస్యలు తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఆయన ఎంపి రాష్ట్ర కనీస వేతనం సలహా బోర్డు ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మస్తాన్ నాయుడు, అబ్దుల్‌రహీమ్ ఉన్నారు.

# డా.విఎం రాహుల్ జన్మదిన వేడుకలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు నియోజక వర్గం శాసన సభ్యులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మైనారిటీల ఆశాజ్యోతి డాక్టర్ వి.ఎం.థామస్ కుమారుడు డైనమిక్ యంగ్ టైగర్ డాక్టర్ వి.ఎం.రాహుల్ జన్మదిన వేడుకలు కార్వేటి నగరం పట్టణం నందు ముస్లిం మైనారిటీ సోదరులు ఘనంగా నిర్వహించారు.స్థానిక మసీదు వీధి లో ఉన్నటువంటి హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా వద్ద డాక్టర్ వి.ఎం.రాహుల్ జన్మదిన వేడుకలు జరిపి కేక్ కట్‌చేసి అనంతరం దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులు పూలన్ సాహెబ్, అబ్దుల్ రెహ్మాన్, షేక్ సందాని, షాజహాన్ ఖాన్, సాజిద్ బాషా, యాకూబ్, ఫయాజ్, ఇర్ఫాన్ బాషా, జమాల్ బాషా, సలీం, అజీస్, షర్ఫుద్దీన్, ఖాదర్ బాషా, ఇర్ఫాన్, జైలా, సోహైల్, మొహమ్మద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవిగా కనకదుర్గ



**శ్రీకాళహస్తిఅర్బన్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర ఆలయం అనుబంధంగా పట్టణంలోని కనకాచలం కొండపై వెలసిన కనకదుర్గ అమ్మవారి మూడో రోజు బుధవారం గాయత్రీ దేవిదా భక్తులకు అభయ ప్రదానం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అమ్మవారి సన్నిధానం ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారు చంద్రఘంట దేవిగా దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ గుడి వీధిలో కలిసిన ముత్యాలమ్మ బ్రహ్మచారినిగా, ఏడు గంగమ్మల ఆలయంలో వెలసిన గంగమ్మ కూష్మాండ దుర్గగా, వేదం దక్షిణ కాళికాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణా దేవిగా సాక్షాత్కరించారు. పొన్నాలమ్మ గుడిలో వెలసిన పొన్నాలమ్మ తల్లి అన్నపూర్ణ దేవి గా భక్తులకు అభయ ప్రదానం చేశారు.



# మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే దంపతులు

**గజవాహనాన్ని మోసి అమ్మవారి పట్ల తనకున్న అపారమైన భక్తిని చాటుకున్న ఎమ్మెల్యే**

**గజవాహన సమర్పణలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, చంద్రగిరి పట్టణంలో వెలసిన గ్రామదేవత మూలస్థాన ఎల్లమ్మదేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సతీ సమేతంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని వారి సతీమణి పులివర్తి సుధా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా టవర్‌క్లాక్ వద్ద ఉన్న వినాయక స్వామి దేవాలయం వద్దకు ఎమ్మెల్యే సతీసమేతంగా చేరుకున్నారు. మూలస్థాన ఎల్లమ్మ ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ ఈఓ మమత కూటమి నాయకులు, భక్తులు, ఎమ్మెల్యే దంపతులను సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే దంపతులు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. వినాయక స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి వెండి కవచంతో కూడిన గజవాహన సమర్పణలో దాతలతో





పాటు ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. గజ వాహనం పై ఉన్న తెరను తొలగించి భక్తులకు కనువిందు చేశారు. ఆలయ పూజారి ఎమ్మెల్యే దంపతులు, గజ వాహన దాతలతో కలిపి గజ వాహనానికి ప్రత్యేక పూజలు జరిపించారు. అమ్మవారి వాహనమైన గజవాహనాన్ని టవర్ క్లాక్ వినాయక స్వామి ఆలయం నుంచి వాహనాన్ని మోస్తూ ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మరియు దాతలు కలిసి ఆలయ ఈవో చైర్మన్‌లకు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అర్చకులు, ఈఓ, చైర్మన్, సభ్యులు కలసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులకు కండువాలతో సత్కరించారు. ఆలయ పూజారి తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శాశ్వత గజవాహన ఉభయదాతలు రాజగోపాల్, కుప్పమ్మ జ్ఞాపకార్థం, వారి వారసులు విజయ రాఘవులు సతీమణి బేబీరాణి, చక్రపాణి, సత్యనారాయణన్-హేమావతి ఆధ్వర్యంలో ఈ వెండి గజవాహనం సమర్పించారు. దాతలను ఎమ్మెల్యే అభినందించారు. దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పులివర్తి నాని కృతజ్ఞతలు తెలిపారు.



# పార్వతీదేవి అలంకరణలో బోయకొండ గంగమ్మ

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు పార్వతీ దేవిగా కొలువు తీరారు. ఉదయాన్నే వేదపండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారిని పార్వతీదేవిగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ, సోమల రామచంద్రయ్య కృష్ణవేణి, బెంగళూరు ప్రసాద్, చిక్కబల్లాపూర్ మమత రాఘవేంద్ర, కడప రామాపురం చంద్రశేఖర్ రెడ్డి, దుర్గ, బోయకొండ జిఆర్ఎస్ రమణ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. వారందరూ యోగశాలలో పలు హోమాలలో పాల్గొన్నారు. ఈఓ ఉప కమిషనర్ ఏకాంబరం అమ్మవారి ప్రతిమ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు.

# కట్టమంచి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం చేయండి

**దొడ్డిపల్లి ఎన్టీఆర్ హౌసింగ్ లే అవుట్‌లో మౌలిక వసతుల కల్పన జరగాలి**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పట్టణ పరిధిలోని కట్టమంచి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చిత్తూరు నగర పాలకసంస్థ కమిషనర్ నరసింహప్రసాద్‌ను ఆదేశించారు. బుధవారం చిత్తూరు కార్పొరేషన్ పరిధిలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ గాంధీ రోడ్డు, కట్టమంచి బైపాస్ రోడ్, దొడ్డిపల్లి ఎన్టిఆర్ హౌసింగ్ లే అవుట్‌లను పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్, ఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి సుబ్రమణ్యం, ఈఈ శంకరప్ప, డిఈ శ్రీధర్, చిత్తూరు అర్బన్ తహశీల్దార్ కులశేఖర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు విస్తరణకు సంబంధించి గాంధీ రోడ్డులో పనులు వేగవంతం చేయాలని, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి, విద్యుత్ స్తంభాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డు చేరుకున్న కలెక్టర్ కట్టమంచి వై జంక్షన్ నుండి మురగానపల్లి వరకు గల 2.25 కి.మీల రోడ్డు నిర్మాణంలో భాగంగా 1.1 కి.మీల నిడివి గల బైపాస్ రోడ్డు లోని భాగానికి సంబంధించి బిటి రోడ్డు పనులు వేగవంతం కావాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంపి లాడ్స్ రూ.50 లక్షలు, కలెక్టర్, చుడా, కార్పొరేషన్ కింద రూ.47 లక్షలు నిధులు ఉన్నాయని, ఈ నిధులను వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు కోటి రూపాయలు అదనంగా రోడ్డు నిర్మాణానికి మంజూరు చేస్తామన్నారు. వచ్చే వారంలోపు జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలన్నారు. 250 మీమీల మందంతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణాన్ని రెండు లేయర్లుగా వేయడం ద్వారా మరింత మన్నికగా ఉంటుందని, అవసరమైన



మెటీరియల్స్ నాణ్యతలో రాజీ పడవద్దన్నారు. రోడ్డు పై నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో, మలుపులలో సిసి రోడ్డు నిర్మాణాలు, అవసరమైన రెండు ప్రదేశాలలో కల్వర్ట్‌లు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించి సరిపడా నిధులు ఉన్నాయని, పనులలో జాప్యాన్ని అనుమతించనన్నారు. రోడ్డు పనుల నాణ్యతను పంచాయతీరాజ్ ఎస్ఈ పర్యవేక్షించాలన్నారు. కోకావారిపల్లి రోడ్డు నిర్మాణానికి సంబంధించి నేషనల్ హైవే పిడితో సమన్వయం చేసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. పర్యటనలో భాగంగా తదుపరి దొడ్డిపల్లిలోని ఎన్టిఆర్ హౌసింగ్ లేఅవుట్‌లను కలెక్టర్ పరిశీలించారు. హౌసింగ్ లేఅవుట్‌కు దారి, తాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని హౌసింగ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలోఇంటి నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. దారిసమస్యకు అవసరమైతే ప్రైవేట్ భూమిని సమీకరించి రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. త్రాగునీటికి ఇబ్బందిగా ఉందని, వాటర్‌ట్యాంక్ నిర్మించాలని స్థానికులు కోరగా మరో రెండు వారాలలో అవసరమైతే కొత్తబోర్లు వేయడం లేదా ప్రస్తుతం ఉన్న బోరులో నీటి మట్టం తగ్గినట్లైతే భూగర్భ జల వనరుల శాఖ ద్వారా ప్రస్తుతం ఉన్న బోరు లోతును మరింత పెంచి నీటి వసతిని ఏర్పాటు చేస్తామని, మూడు నెలలలో నీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. వర్షం వస్తే రోడ్డుపై వర్షపు నీరు రావడం తో రాకపోకలకు ఇబ్బందిగా ఉందని కలెక్టర్‌ను కోరగా హౌసింగ్ లే అవుట్ పనులు పూర్తి అయిన తరువాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామన్నారు.

# బెజవాడ కనక దుర్గమ్మకు శివయ్య సారె సమర్పణ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం విజయవాడలో వెలసియున్న కనకదుర్గ అమ్మవారి దేవి శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి, ఈఓ బాపిరెడ్డి సమర్పించారు. వారు మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.





# ఈవీఎం గోడౌన్‌ల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం గోడౌన్‌లను తనిఖీ చేసి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ముందస్తు చర్యల్లో భాగంగా 2002 ఓటరు జాబితాతో 2025 ఓటరు జాబితాను సరిపోల్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నద న్నారు. ఈ ప్రక్రియ జిల్లాలో సెప్టెంబర్ 19 నుండి 26వ తేది వరకు కొనసాగుతుందని, ఇప్పటి వరకు 25 శాతం జాబితా సరిపోలిందని, ఈ ప్రక్రియ నిర్వహణలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రక్రియ ద్వారా బోగస్, మరణించిన వారిని జాబితా నుండి తొలగించి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించవచ్చన్నారు. జిల్లాలో 1776 పోలింగ్ స్టేషన్‌ల పరిధిలో బిఎల్‌ఓలకు ఈ ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ బిఎల్ఏ ద్వారా పరిశీలించవచ్చనని తెలిపారు. దీనితో పాటు రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ దృష్టికి వచ్చిన బోగస్, మరణించిన వారి వివరాలను బిఎల్ఓ లకు తెలిపి ఓటరు జాబితా నుండి తొలగించే కార్యక్రమానికి సహకరించాలని కోరారు. 18 సం.ల వయసు పూర్తి చేసి నూతనంగా ఓటరు గా నమోదు చేసే ప్రక్రియ సంతృప్తికరంగా కొనసాగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రతినిధి సురేంద్ర కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పరదేశి, బిజెపి ప్రతినిధి అట్లూరి శ్రీనివాసులు, జనసేన పార్టీ ప్రతినిధి యశ్వంత్, సిపిఎం పార్టీ ప్రతినిధి గంగరాజు, ఎలెక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రాజేంద్ర, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# అట్టహాసంగా కల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వైఖానస ఆగమోక్తంగా సాగిన ధ్వజారోహణం**
**పెద్ద శేషునిపై పరమపథ నాథుడు విహారం**
**ధ్వజ పటంతో ముక్కోటి దేవతలకు ఆహ్వానం**
**కంకణ దారుడైన చెవిరెడ్డి సోదరుడు రఘునాథరెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బుధవారం సాయంత్రం 5.30 గంటల నుంచి 6గంటల మధ్యన ఆగమోక్తంగా జరిగిన ధ్వజారోహణంతో ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానం పలికారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ధ్వజారోహణ కార్యక్రమం కన్నులపండువుగా సాగింది. ముందుగా స్వామి వారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. భేరితాడనం, భేరిపూజ, ధ్వజపటం, నవసంధి, శ్రీవారి మాడవీధి ఉత్సవం, ఆస్థానం నిర్వహించారు. అనంతరం ధ్వజస్తంభంకు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. నూతన వస్త్రంపై గరుత్మంతుణ్ణి లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. అష్టదిక్పాలకులను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడమే దీని లక్ష్యం.



**పెద్దశేషునిపై పరమపథనాథుడు...** కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు బుధవారం రాత్రి 7.30 నుండి 10 గంటల వరకు పెద్దశేష వాహన సేవ జరిగింది. కంకణభట్టార్ శ్రీనివాసాచార్యులు ఉత్సవ మూర్తులను పరమపదనాథుని అవతారంలో ముస్తాబు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారు ఏడుతలల పెద్ద శేషునిపై పరమపదనాథుని అలంకారంలో స్వామి వారు భక్తులను అనుగ్రహించారు. పెద్ద శేషునిపై విహరించే స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించి కర్పూర హారతులతో తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన పెద్ద శేషవాహనం తుమ్మలగుంట గ్రామంలోని పురవీధుల్లో తిరిగింది. పెద్దశేష వాహన సేవలో కంకణదారుడైన చెవిరెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతలు, చెవిరెడ్డి లక్ష్మీ, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**పెద్ద శేష వాహన వైశిష్ట్యం....** ఆదిశేషుడు తన శిరస్సుపై సమస్త భూమండలాన్ని మోస్తుంటారు. శ్రీహరికి సన్నిహితుడైన ఆదిశేషుడు రామావతారంలో లక్ష్మణునిగా, ద్వాపర యుగంలో బలరామునిగా అవతరించి శ్రీమన్నారాయణుడికి అత్యంత ప్రీతిపాత్రుడుగా ఉన్నాడు. శేష వాహనం అనగానే దాస్య భక్తికి నిదర్శనం. స్వామి వారికి పానుపుగా, దిండుగా, పాదుకలుగా, ఛత్రంగా, వాహనంగా శేషుడు సేవ చేస్తుంటాడు. శేషుడిని దర్శిస్తే పశుత్వం తొలగి మానవత్వం, దాని నుండి దైవత్వం, ఆపై పరమ పదం సిద్ధిస్తాయని భక్తులు నమ్మకం.

**పాకాల మండలం నుంచి సారె సమర్పణ...** బ్రహ్మోత్సవాలలో తొలిరోజున పెద్దశేష వాహనంకు పాకాల మండలం నుంచి భక్తులు స్వచ్ఛందంగా సారె తీసుకువచ్చి సమర్పించారు. మండలంలోని దామలచెరువు, ఉప్పరపల్లి, పెద్దరామాపురం, కొత్త వడ్డేపల్లి, మొగరాల, రమణయ్యగారిపల్లి, గానుగపెంట, ఇ.పాలగుట్ట పల్లి, వల్లివేడు, పేరసానిపల్లి, మద్దనాయునిపల్లి, పదిపుట్లబైలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సారెను సమర్పించారు. గ్రామ శివార్లకు చేరుకున్న సారెకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలు సాదర స్వాగతం పలికి మేళతాళాలు, మంగళవాయిద్యాలతో సాదరంగా ఆహ్వానం పలికారు.



**కంకణ దారుడైన రఘునాథరెడ్డి....** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి కంకణ ధారణ చేసుకున్నారు. బుధవారం ఉదయం అభిషేక సేవలో పాల్గొన్న ఆయన సాయంత్రం ధ్వజారోహణ సమయంలో కంకణ దారణ చేసుకుని ఉత్సవాల నిర్వహణ బాధ్యతలను స్వీకరించారు. అక్టోబరు 2వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు ఆయన కంకణదారునిగా వ్యవహరిస్తారు.

# రాజరాజేశ్వరి అలంకరణలో కన్యకా పరమేశ్వరి దర్శనం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. కొత్తవీధిలోని శ్రీకన్యకాపరమేశ్వర అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు.

ఆలయంలోని మూలవిరాట్ మహారాణి అలంకరణలో, ఉత్సవమూర్తి శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలంకరణలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే మంగళం రోడ్డులోని శ్రీబొంతాలమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు ఆదిపరాశక్తి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

# చంద్రబాబు ఆశయాలకు, ఎమ్మెల్యే గురజాల అభివృద్ధికి అండగా ఉంటాం

**నగర టీడీపీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు నరేష్, పచ్చప్ప**

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు చిత్తూరు యంగ్ అండ్ డైనమిక్




శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అండగా ఉండి పార్టీని బలోపేతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని చిత్తూర్ నగర పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేష్, పచ్చప్పలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కార్యాలయంలో చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని 30, 31, 32 డివిజన్లకు సంబంధించి శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు వార్డు అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలని అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను అందిపుచ్చుకొని చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలను మారుస్తున్న చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్‌కు అండగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి సైతం పాటు పడాలని పిలుపునిచ్చారు. తమను పార్టీ అధిష్టానం అలాగే చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమించడం జరిగిందని, వారం దరికీ తమ కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకాన్ని ఉంచిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తూరు నగరం లోని పార్టీ శ్రేణులతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. అలాగే సంస్థాగత ఎన్నికలలో రాష్ట్ర పార్టీ ఆదేశాలతో చిత్తూరు శాసన సభ్యులు కమిటీలను వెయ్యడం జరిగిందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన వారిని ఎవరిని విస్మరించకుండా సముచిత న్యాయం చేసిన ఘనత గురజాల జగన్ మోహన్‌కి చెల్లుతుందన్నారు. మీ డివిజన్లో ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైనా వాటిని క్రోడీకరించి తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీలో ఎలాంటి విభేదాలకు కావు లేకుండా క్రమశిక్షణతో శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గంలో పార్టీని ముందుకు తీసుకెళుతున్నారని అది ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 32వ డివిజన్‌కు సంబంధించి పలు సమస్యలను డివిజన్ అధ్యక్షురాలు ఎన్.హేమావతి అధ్యక్ష కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, 31వ డివిజన్ మాజీ కార్పొరేటర్ నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు కోలా కిరణ్‌కుమార్, 31 డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రవీణ ఆనంద్, నాయకులు వాసు బాబు, శ్రీనివాసులు, నవీన్, సుధాకర్ నాయుడు, సాయి కుమార్, వీణా, ప్రియా, హారిక పాల్గొన్నారు.

# పెద్దశేష వాహనంపై మూలస్థాన ఎల్లమ్మ దర్శనం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** భక్తుల కోర్కెలను కొంగుబంగారం చేస్తున్న చంద్రగిరి గ్రామ దేవతగా విరాజిల్లుతున్న మూలస్థాన ఎల్లమ్మ నవ రాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు బుధవారం రాత్రి పెద్దశేష వాహనంపై కొలువై మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు రక్షణ భాగ్యం కల్పించారు. అమ్మవారి ఆలయంలో అమ్మవారికి



పాలు పెరుగు తేనె నెయ్యి పసుపు కుంకుమ కొబ్బరి నీళ్లు సుగంధ పరిమళ ద్రవలతో అమ్మవారికి స్నపనతిమంజనం అభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు పీతాంబరాలు బంగారు నగలు ధరింపజేసి మహాలక్ష్మి అలంకరణలో పెద్దశేష వాహనంపై కొలువు తీర్చారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రధానంగా పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మంగళ వాయిద్యాలు మేళ తాళాలు కోలాటాలు చెక్కభజనలు అమ్మవారి మాలలు ధరించిన భక్తులసంకీర్తనలతో చంద్రగిరి పుర వీధుల్లో అమ్మవారు ఊరేగారు. భక్తులు మూల స్థాన ఎల్లమ్మ వారికి కర్పూర నిరాజనాల సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఉభయ దాత జెడబ్ల్యూ విజయ్‌కుమార్ కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శన్ భాగ్యం కల్పించిన మిట్టమీద గంగమ్మ**

చంద్రగిరి గ్రామంలో వెలసి ఉన్న మిట్టమీద గంగమ్మ ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అందులో భాగంగా బుధవారం రాత్రి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో శేష వాహనంపై కొలువై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చంద్రగిరి పురవీధుల్లో విహరించారు. అమ్మవారికి స్థానిక ప్రజలు కర్పూర నిరాజనా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చిన వైష్ణవి మాత

**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు వైష్ణవిదేవి ఆలయంలో దసరా నవరాత్రులలో మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారికి పంచామృత అభిషేకం చేశారు. అనంతరం రంగురంగు పూలతో అమ్మవారిని అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. తిరుపతి, పుంగనూరు, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉబయ దారులుగా తిరుపతికి చెందిన హనుమంత ప్రసాద్ ధర్మపత్ని భారతీ, కదిరేపల్లికి చెందిన జయ కుమార్ ధర్మపత్ని మంజులగా వ్యవహరించారు. హనుమంత ప్రసాద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## కబడ్డీ పోటీల్లో అన్నమాచార్య విద్యార్థులు ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జేఎన్టీయూ ఆధ్వర్యంలో అన్నమాచర్య కళాశాల వేదికగా సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ పోటీలలో అన్నమాచార్య కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ప్రిన్సిపల్ డాక్టర్ సి.నాధముని రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలోని సాంకేతిక విజ్ఞాన శాస్త్రం బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎల్.ప్రేమ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ విద్యార్థి బి.సుజిత్ కుమార్ విశ్వవిద్యాలయ స్థాయిలో అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ అంకితభావాన్ని ప్రదర్శించి, జేఎన్టీయూఏ తరపున ప్రతిష్ఠాత్మక కబడ్డీ క్రీడా పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. అలాగే జేఎన్టీయు తరుపున జరగబోయే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రీడలలో మరింత ప్రతిభ చూపాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణంరాజు, కోఆర్డినేటర్ వంశీకృష్ణ, పిఆర్ఓ బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఎస్వీయూ ప్రయోగశాల భవన నిర్మాణం ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ రుసా నిధుల ఫేజ్ 2.0లో భాగంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కింద కొత్తగా మంజూరైన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ప్రయోగశాలకు వర్సిటీ అధికారులు భూమి పూజ నిర్వహించారు. ఈ మేరకు ఎస్వీయూలో బుధవారం రీసెర్చ్ ప్రయోగశాల కోసం రూ. 6కోట్ల వ్యయంతో నిర్మించినున్న భవనానికి వీసీ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రూసా ఫేజ్-2 కింద రకరకాల పరిశోధనాత్మక కార్యక్రమాలు చేపట్టామని, తిరుపతిలోని రాష్ట్ర విద్య సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా చేపడుతున్నామన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, సహకార ప్రాజెక్టుల నిర్వహణకు, సామర్థ్య నిర్మాణాన్ని ప్రోత్సహించడానికి, అత్యాధునిక సౌకర్యాలను అందించడానికి ఇలాంటి ప్రయోగశాలలు ఉపయోగపడతాయన్నారు. ఈ భవనం అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశ్రమలకు సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ డీన్ ఆచార్య నరసింహ, ఆచార్య బాలాజీ, ప్రిన్సిపాల్స్ ఆచార్య పద్మావతి, భాస్కర్ రెడ్డి, రూసా సిఈఓ వంశీ, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గిరిజనులను అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్ :** జనసేన పర్యటనలో భాగంగా పొయ్య ఎస్టీ కాలనీలో చాలామంది ప్రజలు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు లేవని అందువల్ల మా పిల్లలను పాఠశాలకు పంపించాలి అంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ముఖ్యంగా రేషన్ కార్డులు లేనందువలన బియ్యం తీసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు ఎస్టీ కాలనీ వాసులను పొయ్య సచివాలయం దగ్గరకు తీసుకొని వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది, అధికారులు సానుకూలంగా స్పందించి, తక్షణమే ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకొని నమోదు చేసుకున్నారు, పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీనివాసులు, మనీ, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ త్రిపుర భైరవి దేవిగా దుర్గాదేవి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు బుధవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు, ముడవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామి వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీ త్రిపుర భైరవి కి విశేష పంచామృత అభిషేకం, హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ బగళాముఖీ దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హెూమం, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహంను పొందారు. అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది. సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి దర్బారు సేవా నిర్వహించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న గుండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త శ్రీనివాసులు భార్య వెంకటలక్ష్మి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న పలమనేరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతేకాకుండా వారి కుటుంబానికి తమవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భాస్కర్, మాజీ సర్పంచ్ సెల్వరాజు, నరేష్, వెంకటేష్, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

**- మేయర్ ఎస్ అముద**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరాన్ని శుభ్రంగా ఉంచడంలో కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని నగర మేయర్ ఎస్ అముద చెప్పారు. స్వచ్ఛతాహీ సేవా-2025 కార్యక్రమాలలో భాగంగా బుధవారం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి మరువలేనిదన్నారు. కార్మికులందరూ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాథమిక దశలోనే వైద్య సేవలు పొందడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు అపోలో వైద్యులచే ఎనిమిది విభాగాల్లో వైద్య పరీక్షలు, చికిత్సలు అందించి మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎంహెచ్వో డా. లోకేష్ మాట్లాడుతూ.. 348 మంది పారిశుద్ధ్య కార్మికులు వైద్య సేవలు పొందారని, అవసరమైతే మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని, క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు రాజేష్ కుమార్ రెడ్డి, ఆర్. చంద్రశేఖర్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, అపోలో వైద్యులు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యం కావాలి : గుంత లక్ష్మణ్ జి పిలుపు





**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** వికసిత్ భారత్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్ఈపి 2025 విద్య విధానాన్ని అమల్లోకి తెచ్చిందని, ఆ దశగా ఏఐసిటిఇ ప్రణాళికతో సాంకేతిక విద్యలో పెను మార్పులకు అవకాశం ఉంటుందని ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి పిలుపునిచ్చారు. ఏబిఆర్ఎస్ఎం, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాతీయ నూతన విద్యా విధానం సాంకేతిక విద్యాభివృద్ధి అనే అంశంపై సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్యామ్ రథ్, ముఖ్యఅతిథిగా ఏబిఆర్ఎస్ఎం జాతీయ సహ సంఘటన కార్యదర్శి గుంత లక్ష్మణ్ జి పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు వికసిద్భారత లక్ష్యాన్ని 2047 కు చేరుకున్న విధంగా దేశవ్యాప్తంగా సాంకేతిక విద్య పాఠ్యాంశాలలో నూతన జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందులో అధ్యాపకులకు శిక్షణ, ఇంటర్నెట్ షిప్, ప్రాజెక్టు వర్క్, అధునాతన ప్రయోగశాలలు, దేశీయ పరిశోధనల అంశంపై ప్రస్తావించారు. అటల్ ట్రైనింగ్ పథకం కింద ఇంతవరకు దేశంలో ఐదు లక్షల మంది సాంకేతిక అధ్యాపకులకు విద్యా విధానంలో అధునాతన మెలకులవలపై శిక్షణ ఇచ్చామని తెలిపారు. రాబోయే రోజులలో ప్రతి అధ్యాపకుడు కూడా ఈ శిక్షణ పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ముప్పా లక్ష్మణరావు, సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ ఆనందరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజశేఖర్, సెమినార్ కన్వీనర్ డాక్టర్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఇందులో రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేస్తున్న సుమారు 300 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## 62వ జాతీయ సేవా పథకం



**పలమనేరు మేజర్ న్యూస్:** ఎస్ విసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని సెమినార్ హాల్ నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు డాక్టర్ ఎం వెంకటేశులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62వ జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో మొక్క లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్ ఎస్ ఎస్ దినోత్సవ ప్రాముఖ్య తను విద్యార్థులకు వివరించారు. అనంతరం యువత యొక్క భాగస్వా మ్యం దేశ అభివృద్ధి సుస్థిర అభివృద్ధికి వారు దోహదపడతారన్నారు. అత్యున్నత ప్రతిభ చూపిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రమేష్, మానస, లిఖితాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్. వెంకటేష్ బాబు, డాక్టర్ పి రవీందర్ నాథ్ రెడ్డి, కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి చిదంబరం, కోఆర్డి నేటర్ డాక్టర్ సందీశ్వరయ్య, కోఆర్డినేటర్ డాక్టర్ జెనజీర్, డాక్టర్ వాసు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప వైద్య కేంద్రానికి వైద్య ఉపయోగకర వస్తువులు విరాళం

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని పంచాయతీ కేంద్రం పరికిదొనలో గల ఉప ఆరోగ్య కేంద్రానికి దాత వైద్య ఉపయోగకర వస్తువులను అందించారు. ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని సోనాకు దాతలు సుంజర్లపల్లికి చెందిన ప్రభాకర్ నాయుడు, నగేష్ నాయుడు లు వ్యాక్సిన్లు భద్రపరుచుకునేందుకు రిఫ్రిజిరేటర్ అదే విధంగా పలు వైద్య పరికరాలను అందించారు. దాతలను తెలుగుదేశం పార్టీ నాయకుడు వేలూరు సుబ్రహ్మణ్యం, చంగల్ రాయుడు తదితరులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.





## భూ సమస్య శాశ్వత పరిష్కారం కోసం రీ సర్వే



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రభుత్వం రీసర్వేను నిర్వహిస్తుందని సింగి ల్విండో చైర్మన్ జనార్ధన్ చౌదరి అన్నారు బుధవారం కమ్మకండ్రిగ పంచాయతీలో నడవలూరు రెవెన్యూ లో రీ సర్వే రిపోర్ట్ ను లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములకు హద్దులు నిర్ణయించి దానికి వారికి సంబంధించిన పట్టాలను రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు రైతుల సరిహద్దు సమస్యలు రికార్డులను సరిదిద్దుకుని సమస్యలు పరిష్కరించి సమస్యలు లేని రెవెన్యూ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు టిడిపి నాయకులు చేకూరి వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకి స్వాగతం రుద్రకోటి సదాశివం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి బుధవారం తిరుపతికి విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఏపీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం రోజా పువ్వులు అందించి సాదర స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ ఆధ్వర్యం లో బుధవారం వర్సిటీలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి వీసీ జీఎస్ ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథి విచ్చేసి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవా భావాన్ని అలవర్చుకోవాలి సూచించారు. సమాజ శ్రేయస్సుకు, దేశ ఉన్నతి శ్రమించాల్సి బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్‌ఈ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వెంకట నారాయణరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నారా బ్రాహ్మిణికి స్వాగతం పలికిన బొజ్జల రిషిత రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** తిరుపతి పర్యటన నిమిత్తం ఈ తిరుపతి ఎయిర్పోర్ట్‌కు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి బాటలో పరుగులు తీస్తున్న చిత్తూరు

**– నారా లోకేష్ ఎమ్మెల్యే గురజాలకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా యువతఅధికార ప్రతినిధి**



**గుడిపాల, మేనేజర్‌న్యూస్:** అభివృద్ధి ధ్యేయంగా ఎంచుకొని చిత్తూరు జిల్లా చిరకాల కోరిక యూనివర్సిటీ సాధించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కి చిత్తూరు జిల్లా యువత అధికార ప్రతినిధి చందురెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా చందు రెడ్డి మాట్లాడుతూ గత25 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మన చిత్తూరు జిల్లా అభివృద్ధి బాటలో నడుస్తున్నది. పేదల కష్టాలను తెలుసుకొని అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్నది గురజాల జగన్ మోహన్,కూటమి ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో తమ జిల్లాకు యూనివర్సిటీ కచ్చితంగా కావాలని కోరడం జరిగింది. నిన్నటి అసెంబ్లీలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తన గలముతో గట్టిగా వాదించి తమ జిల్లాకు యూనివర్సిటీ రావాలని పట్టు పట్టడం జరిగింది.స్పందించిన విద్యాశాఖ మంత్రి వెంటనే చిత్తూరు జిల్లాకు యూనివర్సిటీ కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. చిత్తూరు జిల్లాకు యూనివర్సిటీ రావడం ఎంతో హర్షనీయమని చిత్తూరు జిల్లా యువత అధికార ప్రతినిధి చందు రెడ్డి తెలిపారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం



**యాదమరి, మేజర్‌న్యూస్:** యాదమరి సంబంధించిన పత్రపల్లే సచివాలయంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరయ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ,పెంచల వీరేంద్ర సర్పంచ్, సచివాలయం సిబ్బంది హాజరయ్యారు. సదరు హెల్త్ క్యాంపు నందు గ్రామప్రజలకు రక్త పోటు, మధు మేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్, తల్లీ బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, కిషోర బాలిక ఆరోగ్య పరీక్షలు,క్షయ వ్యాధి స్క్రీనింగ్, సికిల్ సేల్ అనీమియా స్క్రీనింగ్,ఆయుష్ సేవలు, టీకాల కార్యక్రమం, మానసిక వైద్య సేవలపై పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్,కమ్యూనిటీ హెల్త్, పి హెచ్.ఎన్ ,ఆరోగ్య పేర్యవేక్షకులు,ఆరోగ్య కార్య కర్తలు,ఏం.ఎల్.హెచ్.పి లు, ఏ.ఎన్.ఏం లు ఆశ కార్యకర్తలతో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవి అవతారంలో నైనే రమ్మ



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** మండలంలోని డిఎంపురం పంచాయతీ పరిధిలో ఉన్న పాత దేరాకండిగ గ్రామం సమీపంలో ఉన్న నైనే రమ్మ గుంట వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ నైనేరమ్మ దేవస్థానం నందు దేవీ నవరాత్రుల్లో బుధవారం అన్నపూర్ణేశ్వరి అలంకారంతో అమ్మవారు కొలువు తీరి ఉన్నారు. ఉభయ దారులైన ఆముదాల మురళి సుగుణ దంపతులు అమ్మవారికి పట్టు మంగళ దారాలు సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఊంజల సేవ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాలకృష్ణ కానిస్టేబుల్, కార్యనిర్వాహకుడు ప్రకాష్ కుమారస్వామి , బొబ్బిలి భాస్కర్ కుమారి ఆముదాల భీమయ్య సుధా సుబ్రహ్మణ్యం శంకర్ ముని సోమ సుందరం గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించడం జరిగింది.

# మూలస్థానమ్మ సేవలో కిషన్ చంద్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని జీటీ కండ్రిగ వద్ద వెలసి ఉన్న శ్రీ మూలస్థానమ్మ సేవలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్ పాల్గొన్నారు. దేవి దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని మూలస్థానమ్మ ఆలయంలో శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వీటిలో భాగంగా గురుసాల కిషన్ చంద్ అమ్మవారికి జరుగుతున్న పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కిషన్ చందు ను ఆలయ మర్యాదలతో గ్రామస్తులు సత్కరించారు.

# ఘనంగా డాక్టర్ వి ఎం రాహుల్ జన్మదిన వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం థామస్ కుమారుడు డాక్టర్ వి ఎం రాహుల్ జన్మదిన వేడుకలు వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో టిడిపి శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# గురు బాధ్యతలకు గురువర్యులు





**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అంగామా చేస్తూ మెగా డిఎస్సీ నిర్వహించింది. పలు విమర్శలతో ప్రారంభమైన డీఎస్సీ ప్రక్రియను నిబంధనలకు విరుద్ధంగా పూర్తి చేసింది. దీంతో ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఎంపికైన సుమారు 15మంది అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేసేందుకు హంగామా చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు అమరావతి వేధికగా సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలను అందించేందుకు ఉమ్మడి జిల్లా నుంచి అభ్యర్థులను తరలించే ప్రక్రియను చేపట్టారు. దీంతో జిల్లా డీఈఓ స్థాయి అధికారులు ఈ మేరకు చర్యలు చేపట్టారు. గత రెండు రోజుల నుంచి ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులకు జిల్లా అధికారుల ఫోన్లు, మెసేజ్ ద్వారా సమచారం అందించారు. ఖచ్చితంగా విజయవాడలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని హుకుం జారీ చేశారు. కాగా 50మంది గైర్హాజరు. మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ఇప్పటికే పలు మార్లు జిల్లా అధికారులు పలు మార్లు నిబంధనలు విధించారు. ఇందులో భాగంగా ఈనెల 18వ తేదీన విజయవాడుకు వెళ్లాలంటూ ప్రతి ఒక్క అభ్యర్థికి మెసేజ్లు పంపారు. కానీ ఆరోజు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో కార్యక్రమాన్ని అధికారులు రద్దు చేశారు. అప్పటికే హాజరైన అభ్యర్థులు నిరుత్సాహంతో వెనుదిరిగారు. దీంతో మరో మారు ఈనెల 25వ తేదీన సీఎం చేతుల మీదుగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తామ ఆదేశించారు. దీంతో జిల్లా వ్యాప్తంగా ఎంపికైన అధ్యాపకులు తమ పనులను వదులుకుని డీఈఓ ఆదేశాల మేరకు రేణిగుంట రోడ్డులోని చదలవడ కళాశాలకు హాజరయ్యారు. 50మంది అభ్యర్థులు తమ స్వంత కారణాలతో హాజరు కాలేపోతున్నామంటూ డీఈఓకు విన్నవించారు.

**నేడు డీఎస్సీ అభ్యర్థులకు నియామకాలు అందజేత :** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు సీఎం చేతుల మీదుగా నియామకపత్రాలను అందుకునేందుకు ముందుకు వచ్చారని డీఈఓ కేవీఎన్ కుమార్ తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన అభ్యర్థులతో పాటు విద్యాశాఖకు చెందిన సుమారు 3వేల మంది 80 బస్సులలో అమరావతికి బయలు దేరుతున్నామన్నారు.

# చెంచయ్య నాయుడుకు తగిన గుర్తింపు

**– శాప్‌చైర్మన్ రవినాయుడు**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడుకి పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం ఉంటాయని శాప్ చైర్మన్ రవినాయుడు అన్నారు. మండలంలోని మన్నవరంలో చెంచయ్య నాయుడు స్వగృహంలో పలువురు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు ఆయన కలిసి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ చెంచయ్య నాయుడు విద్యార్థి దశ నుంచి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబానికి అభిమానిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి రాజకీయ, సామాజిక కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెంచయ్య నాయుడు పార్టీకి చేసిన సేవలను గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు వివరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ మాట్లాడుతూ జనసేన నాయకులు కచ్చితంగా తగిన గుర్తింపునిస్తామని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్షింతల కృష్ణ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ బత్తిరెడ్డి, తదితరులు చెంచయ్య నాయుడుని కలిసిన వారిలో ఉన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో పీ4పై శిక్షణ



**యాదమరి, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆధేశాల మేరకు యాదమరి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల సిబ్బందికి 4 అంశంపై ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె .పెంచల వీరేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో. ఆర్. రామచంద్ర,ఏఎస్ఓ. టి. ఎన్. ఉదయ శంకర్ , సివి ఏపీ టీం నుండి. నరసింహరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ పై ఇచ్చిన నియమావళి ప్రకారంగా మ్యాపింగ్ చేయడం, తద్వారా బంగారు కుటుంబాల వారి అవసరాలను పూర్తిస్థాయిలో నెరవేర్చి బంగారు కుటుంబాలను మరింత అభివృద్ధి లోనికి తీసుకురావడానికి సచివాలయ సిబ్బంది అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. మహిళ సంరక్ష కార్యదర్శి ఎస్. రేష్మ మరియు డిజిటల్ అసిస్టెంట్ జగదీశ్వర్ రావు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరించి సచివాలయ సిబ్బందికి 4 సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగినది.

# మాజీ సీఎం జగన్‌ను కలిసిన కామిరెడ్డి



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, కందుకూరు నియోజకవర్గ వైసీపీ పరశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి విజయవాడ లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు.అనంతరం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఉన్న పలు తాజా రాజకీయ విషయాలను వారితో చర్చించారు.

# ఇంటివద్దకే సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**– ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఏర్పేడు మండల పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 4,79,050 రూపాయలు చెక్కులను 10 మంది బాధితులకు నేరుగా వారి ఇంటికి వెళ్లి బొజ్జల రిషిత రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేసి సహాయం చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి లబ్ధిదారులు ధన్యవాదములు తెలిపారు. మునెమ్మ 60,000, సరోజమ్మ 58,835, తమ్మి రెడ్డి తిరుపాల్ రెడ్డి 30,000, పల్లం. తిరుమలేష్ 30,000, మేకలత్తూరి చెంగముని రెడ్డి 56,585, రాధమ్మ 66,010, కుసుమ 23,400, వెంకటముని 43,184 మంగయ్య 24,320 పెంచులయ్య 80,635 మొత్తం చెక్కులను వివిధ గ్రామాలలో వారి ఇంటి వద్దకెళ్లి బొజ్జల అరిషిత రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్య తరగతి ప్రజలు అభ్యుదయానికి శ్రీరామ రక్షా

**– బిజెపి నేతలు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, బీజేపీ నేతలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వాడవాడలా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నారా చంద్రబాబు నాయుడులకు ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడులకు అభినందనలు తెలిపారు, జీఎస్టీ తగ్గింపు పేదలకు – వరం అనియు, విదేశీ వస్తువులు వద్దువద్దు – స్వదేశీ వస్తువులు ముద్దుముద్దే అనే నినాదాలతో ఎన్డీయే కూటమి బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో మార్మోగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం గతంలో నాలుగు స్లాబ్లుగా ఉన్న 5 శాతం 12 శాతం 18 శాతం 28 శాతం వాటిని రెండు స్లాబ్లుగా అంటే పేదల నిత్యవసర సరుకులుపై 0 శాతం 5 శాతం 18 శాతం ప్రజలకు హాని కలిగించే పోవ్వకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీగా సంస్కరణలు ప్రవేశ పెట్టిన నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలుపుతూ కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్ మార్కెట్ వర్తకులు విని యోగదారులుతో ధన్యవాద తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, టీడీపీ నేతలు మహబూబ్ భాషా, పుష్పనాథ్, కొరియర్ రవి, నెల్లూరు సుబ్రమణ్యం, అడపాల శ్రీనివాసులు, నవాబ్, బీజేపీ నాయకులు జాన్ మధుకర్, శ్యాంచంద్ గెహ్లోట్, అన్నపూర్ణమ్మ, రాజా రాయల్, భీమవరం నరేష్, అమ్మపాలెం రమణారెడ్డి, బాల గురవయ్య, హరీష్, ఆనంద్, వెంకటరమణ రెడ్డి, జనం కోసం వేణు, మునిరాజ, పురుషోత్తం, మోహన్, కిశోర్, మణి, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో వైభవంగా శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు బుధవారం సాయంత్రం 5.43 నుండి 6.15 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి వారి సమక్షంలో వేద గానాల మధ్య మంగళవాద్యాలు మోగుతుండగా అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేశారు. సకల దేవతలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారని ప్రాశస్త్యం. ముందుగా బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారిని, పరివార దేవతలైన అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి వారిని,



ధ్వజవటాన్ని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, కంకణ బట్టర్ వేణుగోపాల దీక్షితులు, ఇతర బోర్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుపతి మహతి కళాక్షేత్రంలో తమిళనాడుకు చెందిన పి.ఆనంద్ జయరామ్ బృందం తమ నృత్య కళాకారులతో ప్రదర్శించిన "ఆండాళ్ రంగనాథుల కళ్యాణ వైభవ" భరతనాట్య సంప్రదాయ నృత్య రూపకం సభను అలరించింది. ఈ కార్యక్రమం నృత్యాంజలితో ప్రారంభమయ్యింది. ఆపై గోదా స్తుతి, తదుపరి వర్ణం, శ్రీమన్నారాయణుని శ్రీపాదమే శరణు, దశావతారస్తుతి వంటి నృత్యములు నయనానందకరంగా సాగింది. ఈ కార్యక్రమం హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సప్తగిరి మాసపత్రిక సీనియర్ ఉప సంపాదకురాలు డా. అల్లాడి సంధ్య, భక్తులు పాల్గొన్నారు.



# పెద్దశేష వాహనసేవలో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శన

**తిరుమల, మేజర్‌న్యూస్:** సప్తగిరి సార్వభౌముని సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా





బుధవారం రాత్రి పెద్దశేష వాహనంపై శ్రీనివాసుడు భక్తకోటిని అనుగ్రహిస్తూ మాడవీధులలో ఊరేగే సందర్భంగా 19 కళాబృందాలు స్వామివారి సేవలో తరించాయి. తిరుపతికి చెందిన వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలకు చెందిన మూడు కళా బృందాలు తమ కళారూపాలతో ఆహుతులను ఆకట్టుకున్నాయి. క్షీరసాగర మథనం రూపకం నయన మనోహరంగా సాగింది. తమిళనాడుకు చెందిన భరతనాట్యం, మహారాష్ట్ర నుండి గోంధాల్ నృత్యం ప్రదర్శించారు. గూడూరు శ్రీసాయినృత్య బృంద అకాడమీకి చెందిన శైలజా కుమారి బృందం ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణ ఘట్టం కనువిందు చేసినది. అస్సాం రాష్ట్రానికి చెందిన జోయ్ దేవ్ దేఖా బృందం ప్రదర్శించిన బిహూ నృత్యం ఎంతో కమనీయంగా సాగింది. పశ్చిమ బెంగాల్ కు చెందిన ప్రసూన్ బెనర్జీ ప్రదర్శించిన రవీంద్ర నృత్యం ప్రసిద్ధ కవి రవీంద్రనాథ ఠాగూర్ రచించిన నాటకాలు, కవితలు, పాటలు ఆధారంగా రూపొందించిన నృత్య రుపకం, భావ ప్రధానమైన కళా రూపకం. బెంగాలీ సాంస్కృతిక కళావైభవానికి అద్దం పట్టే ఈ కళ ఎంతో మనోహరంగా సాగినది. త్రిపురకు చెందిన రాజ్‌మోగ్ దీపపు నృత్యం, కడపకు చెందిన బ్రహ్మయ్య బృందం ప్రదర్శించిన కోలాటం, విశాఖపట్నానికి చెందిన కె.సునీత బృందం ప్రదర్శించిన దైవకోల, తెలంగాణకు చెందిన గౌరవి రెడ్డి బృందం ప్రదర్శించిన దశావతార ఘట్టం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మహారాష్ట్రకు చెందిన తరుణ శేఖర్ బృందం ప్రదర్శించిన కథక్ నృత్యం, కర్ణాటక రాష్ట్రానికి చెందిన డాక్టర్ దర్శిని మంజునాథ్ ప్రదర్శించిన మోహిని అట్టం నృత్యం, పశ్చిమగోదావరికి చెందిన త్రిమూర్తులు బృందం ప్రదర్శించిన కోలాట నృత్యం, కడపకు చెందిన బాబు బృందం ప్రదర్శించిన డ్రమ్ముల విన్యాసం, హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి రేణుక ప్రభాకర్ బృందం ప్రదర్శించిన కాళింగ నృత్యం, కేరళకు చెందిన అభిషేక్ బృందం ప్రదర్శించిన కథాకళి, పుదుచ్చేరికి తిరుమరుగన్ బృందం ప్రదర్శించిన కరఘట్టం, ఎంతో ఉత్సాహభ రితంగా నేత్రపర్వంగా సాగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహా రాష్ట్ర, పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపుర, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల నుండి 19 కళాబృందాలు 472 మంది కళాకారులు పాల్గొన్నారు.







# పెద్దశేష వాహనంపై పరమపద వైకుంఠనాథుడు అలంకారంలో శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప కటాక్షం

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజైన బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఏడుతలల స్వర్ణశేషవాహనంపై(పెద్ద శేషవాహనం) పరమపద వైకుంఠనాథుడు అలంకారంలో తిరుమాడ వీధులలో భక్తులను కటాక్షించారు. ఆదిశేషుడు తన పడగ నీడలో స్వామివారిని సేవిస్తూ పాన్పుగా దాస్యభక్తిని చాటుతున్నాడు. ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరంలో బలరాముడుగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా





ఉన్నవాడు శేషుడు. ఈయన శ్రీభూదేవి సహితుడైన శ్రీవేంకటేశ్వరుని వహిస్తూ తొలిరోజు భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనాలపై స్వామివారు కనువిందు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఫల, పుష్ప ప్రదర్శన, మీడియా సెంటర్ ప్రారంభం

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు బుధవారం తిరుమలలో కల్యాణ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శనతో పాటు రామ్ భగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. మీడియా సెంటర్‌లో చైర్మన్ మాట్లాడుతూ బుధవారం సాయంత్రం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యే వార్షిక బ్రహ్మోత్సవాల వైభవాన్ని ఫల, పుష్ప, ఫోటో ప్రదర్శన ప్రతిబింబిస్తోందని తెలిపారు. తిరుమలలో రవాణా, క్యూలైన్ విధానం, అన్నప్రసాదం, లడ్డుప్రసాదం పంపిణీ విశేషాలను తెలియజేసే అరుదైన ఫోటోలు ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. ఆయుర్వేద, అటవీ శాఖ, శిల్పకళాశాల స్టాల్స్‌ను ఆయన అభినందించగా, టీటీడీ పబ్లికేషన్స్, అగరబత్తి స్టాల్‌ను కూడా సందర్శించారు. గార్డెన్ విభాగం రూపొందించిన ఘటోత్కచ, బకాసుర, సురస, ద్రౌపది స్వయంవరం వంటి పురాణ నేపథ్య పుష్ప అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని చైర్మన్ కొనియాడారు. అదేవిధంగా, బెంగళూరుకు చెందిన కళాకారిణి గౌరి రూపొందించిన సైకత శిల్పంలో ఆనందనిలయ విమానవెంకటేశ్వరుని మోసుకెళ్తున్న మహాగరుడ రూపకల్పన విశేషంగా ఆకట్టుకుంటోందని పేర్కొన్నారు. స్వామి అనుగ్రహంతో భక్తులందరూ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆనందంగా తిలకించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జనకీదేవి, శాంతారామ్, నరేష్ కుమార్, జంగా కృష్ణమూర్తి, చీఫ్ పీఆర్వో డా.టి.రవి, గార్డెన్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రేణు దీక్షిత్, ఎస్వీ శిల్ప కళాశాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.








ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232



## శైలు స్వామి భౌతికకాయానికి నివాళులర్పించిన టిడిపి మండలాధ్యక్షుడు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని మంజునాథ్ తండ్రి శైలు స్వామి శివైక్యం చెందారని తెలిసి వారి భౌతికాయాన్ని సందర్శించి బుధవారం టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, మాజీ సర్పంచ్ రమణ, కుమ్మరణత్తం పంచాయితీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, జనసేనా పట్టణ ఉపాధ్యక్షుడు నందు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త

**నగరి, మేజర్ న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల ప్రకారం ‘ ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త” లో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నగరి పురపాలక సంఘం పరిధిలో తేది 25.09.2025 ఉదయం 11.30 గం.లకు “లోక్ కళ్యాణ మేళా” ను నాగలాపురం రోడ్, మెప్మా ఆఫీసు నందు నిర్వహించబడును మరియు ఈ కార్యక్రమము నందు వీధి విక్రయదారుల కు మరియు వారి కుటుంబ సభ్యుల కొరకు ప్రతేక ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించబడును. “లోక్ కళ్యాణ మేళా “ నందు ప్రతేక కాంపెయిన్ యొక్క ముఖ్య లక్ష్యాలు పి ఎం ఎస్ వి ఎ నిధి 2.0 పథకంలో భాగంగా కొత్త దరఖాస్తుల పరీక్షలు స్వీకరించుట. ఇప్పటికే మంజూరు చేయబడిన దరఖాస్తుల రుణ పంపిణీని సులభతరం చేయడం, బ్యాంకు తిరిగి పంపిన కేటగిరీ కింద యు ఎల్ బి వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రాసెస్ చేయించడం, లోన్ మంజూరు కోసం బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను చేయించడం. ప్రాసెస్‌జి లబ్ధిదారులకు డిజిటల్ ఆన్ బోర్డింగ్ అవగాహన కల్పించడం. ఈ ఎస్ ఎస్ ఎ ఐ సమన్వయంతో వీధి ఆహార విక్రేత లబ్ధిదారులకు శిక్షణను నిర్వహించడం. సామాజిక ఆర్థిక ప్రొఫైలింగ్ చేపట్టడం మరియు తొలగించబడిన లబ్ధిదారులు మరియు వారి కుటుంబాలకు లోన్ మంజూరు చేయించడం. పై తెలిపిన కార్యక్రమానికి నగరి పురపాలక సంఘము పరిధిలో గల బ్యాంక్ మేనేజర్లు, లేబర్ డిపార్టుమెంటు, సివిల్ సప్లయ్ డిపార్టుమెంటు, హెల్త్ డిపార్టుమెంటు, ఫుడ్ సెక్యూరిటీ డిపార్టుమెంటు, ఐ సి డి ఎస్ డిపార్టుమెంట్ ల నుండి ప్రతినిధులు, టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు, వీధి విక్రయదారులు హాజరు కావడం జరుగును.

## నిస్వార్థమే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఎప్పుడు ముందుంటారు




**కార్వేటినగరం: మేజర్‌న్యూస్:** కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ బుధవారం “ ఉత్తమ రేపటి కోసం యువత” స్ఫూర్తితో జాతీయ సేవా పథకం దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ విజయులు రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నా గౌరీ హాస్పిటల్ డాక్టర్ గోమతి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు రక్తదాన శిబిరంలో విరివిగా పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఉత్తమ వేదిక అని తెలియజేస్తూ, తాను కూడా ఇప్పటివరకు 26 సార్లు రక్తదానం చేశానని, ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హరిబాబు, రఘురాం, బాబు, ఈశ్వర్ రెడ్డి, మీనా, భార్గవి, విశ్వనాథ రెడ్డి, అన్నా గౌరీ హాస్పిటల్ టీం, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడి రోటరీ ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపుడుతన్న వినయ్ బాబు రెండు కాళ్లకు తుంటి మార్పిడి శస్త్ర చికిత్సకు అవసరమైన నిధులను రోటరీ క్లబ్ అందచేసింది. బుధవారం రొటేరియన్ మయూరి శ్యామ్ యాదవ్ సహకారంతో క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి సీనియర్ సీనియర్ రోటేరియన్ దశరథరామిరెడ్డిలు స్పందించి రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో రూ.20500/-, బాలాజీ కాలేజ్ స్టూడెంట్స్ సహకారంతో రూ.2000/- డి ఆర్ డబ్ల్యు కాలేజ్ రోట్రాక్ట్ విద్యార్థునుల సహకారంతో రూ.1500/- మొత్తం రూ.24000/- లను రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు రెడ్డి జాయింట్ సెక్రెటరీ టి సురేష్ రెడ్డి మరియు రోటరీ క్లబ్ సభ్యులు చేతులమీదుగా వినయ్ బాబు సతీమణికి అందించడం జరిగింది.




## విద్యార్థులుసేవా దృక్పథాన్ని అలవర్చుకోండి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక సిఎన్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్వామి లోకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాల న్నారు. విద్యార్థుల ప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే అన్నారు. విద్యతోపాటు క్రమశిక్షణ మానవీయ విలువలు కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ముఖ్య ఉద్దేశం వాలంటీర్లు కళాశాలను పరిశుభ్రంగా ఉంచటం, తోటలు పెంచడం, రోడ్లు వేయటం, పరిసర గ్రామాలను దత్తత తీసుకొని, ఆ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించడం, మురికివాడలను శుభ్రం చేయటం,







నిరక్షరాస్యులకు విద్యను అందించడం వలంటీర్ల కర్తవ్యం అన్నారు. బెంగళూరుబిచెన్నై ఎక్స్ప్రెస్ హైవే మాంటి కార్లో లిమిటెడ్ అధికారి అడిషనల్ జనరల్ మేనేజర్ ముఖేష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు మరియు వాలంటీర్లు ఆరోగ్య సూత్రాలను వయోజన విద్య ఆవశ్యకతను గ్రామాలలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాడాలన్నారు. పర్యావరణం బాగున్నప్పుడే పరిసర ప్రాంతాలు కూడా బాగుంటుందన్నారు. తదనంతరం కార్యక్రమంలో వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు ,పరుగుల పందెం నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్సిసి సిటిఓ హేమంత్ కుమార్, అధ్యాపకులు మీనా కుమారి, లవ కుమార్, రేవతి బెంగళూరుబి చెన్నై మాంటికార్లోలిమిటెడ్ అధికారులు బోలేందర్ సింగ్, ఆశీష్ పాండే, లక్ష్మీధర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ - బిజెపి నాయకులు చిట్టి బాబు కొల్లా

**గుడిపాల, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 నుండి గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు రాష్ట్రంలో నిర్వహిస్తున్న స్వస్త్ నారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు గుడిపాల మండలం 197 రామాపురంలో మెడికల్ ఆఫీసర్ రశ్మిత ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య శిబిరంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ ఈ ఆరోగ్య శిబిరాల్లో ప్రధానంగా బిపి, దయాబెటిస్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్





క్యాన్సర్ తదితర రోగాలకు సంబంధించిన టెస్టులు నిర్వహించ బడుతుందని, తెలియజేశారు. దీంతోపాటు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం కూడా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు స్పెషలిస్ట్ డాక్టర్లతో నిర్వహిస్తున్న ఈ ఆరోగ్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి మండల నాయకులు హరిప్రసాద్, సిద్దు , బిజెపి నాయకులు మురారి ఆనంద్, రెడ్డి మస్తాన్, శేఖర్, జనసేన నాయకులు, అంగన్వాడీ టీచర్లు,ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వామిత్వ, పారిశుధ్య కార్యక్రమాలపై జిల్లా పంచాయతీ అధికారి సమీక్ష

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో అమలవుతున్న స్వామిత్వ, పారిశుధ్య కార్యక్రమాలపై మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఆ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీపీఓ మాట్లాడుతూ ?స్వామిత్వ పథకం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఒక విప్లవాత్మక కార్యక్రమమని గ్రామీణ ప్రాంతాల్లోని ఆస్తులకు డ్రోన్ సర్వే ద్వారా కచ్చితమైన హక్కు పత్రాలను ఇవ్వడం,గ్రామాల్లోని ప్రజలు తమ భూమి, ఆస్తులపై చట్టబద్ధమైన హక్కులు కల్పించడం, ఆస్తులకు సంబంధించిన వివాదాలు తగ్గించి . ఆస్తి పత్రాలున్నవారు బ్యాంకుల్లో సులభంగా రుణాలు పొందుటకు గానూ ప్రధాన ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఈ సర్వే తోడ్పడుతుందని,డ్రోన్ సర్వేల ద్వారా లభించిన కచ్చితమైన మ్యాప్‌ల ఆధారంగా, గ్రామాల అభివృద్ధికి సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. ఈ పథకాన్ని మన జిల్లాలో విజయవంతం చేయడానికి, పంచాయతీలన్నీ క్రియాశీలకంగా పాల్గొనాలని,ప్రతి ఇంటి సర్వే వివరాలను తెలియజేసి, అవసరమైన పత్రాలను సమర్పించడంలో వారికి సహాయ పడాలన్నారు.పరిశుభ్రమైన గ్రామాలు, ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదులని. ప్రతిరోజూ వీధులను, కాలువలను శుభ్రం చేయాలన్నారు . పేరుకుపోయిన చెత్తను తొలగించి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ చెత్త సేకరణ వాహనాలు చేరుకునేలా చూస్తూ, బహిరంగ మల విసర్జన



రహిత గ్రామాల లక్ష్యం కోసం, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వాడేలా ప్రోత్సహించాలన్నారు.పారిశుధ్యం ప్రాముఖ్యతపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని, దీనిలో వారు కూడా భాగస్వాములు అవుతారన్నారు. పంచాయతీల్లో ఉన్న శానిటేషన్ సిబ్బంది పనితీరును సమీక్షించి, వారికి అవసరమైన వనరులు, శిక్షణ అందేలా చూడాలని,స్వామిత్వ పథకం, పారిశుధ్య పనులు రెండు గ్రామాల భవిష్యత్తుకు సంబంధించినవి కావున ఈ కార్యక్రమాలు విజయవంతమయితే గ్రామాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ లక్ష్యాలను సాధించడానికి అధికారులు అందరూ కలిసికట్టుగా కృషి చేసి జిల్లాను ఆదర్శ జిల్లాగా మారుద్దామని పిలుపునిచ్చారు.ఈ సమీక్ష సమావేశములో పెద్దపంజాణి ఎంపీడీఓ కె. ఎన్. బాలాజీ, డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి, పంచాయతీ సెక్రటరీ లు, డిజిటల్ అసిస్టెంట్ లు, సర్వేయర్ లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## వరదరాజులుకి నివాళులర్పించిన దేశం నాయకులు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆలత్తూరు పంచాయతీ టీడీపీ కార్యకర్త వరదరాజులు (60) అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సింగల్ విండో చైర్మన్ మాదిరాజు జనార్దన్‌రాజు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్ రాయులు, మురళి క్రిష్ణ, మాజీ సర్పంచ్ పరందమా నాయుడు, రుక్కబాబు, భాస్కర్,పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# కుమార్ దేవి అవతారంలో రాజరాజేశ్వరి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన, గ్రామ దేవత శ్రీ బంగారు ఆలయం, ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా చాముండేశ్వరి శ్రీధర్ రెడ్డి, కవిత శ్రీధర్ రెడ్డి, సుబ్రమణ్య రాజు, కృష్ణమ్మ కన్న వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణలు... పేద-మధ్య తరగతి ప్రజలకు ఒక వరం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్ర ఉప్పులు సడలిచ్చిన జిఎస్టి వలన అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలుగుదేశం పార్టీ నేత ఎం సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్న పేద బడుగు బలహీన ప్రజలు. జీఎస్టీ తగ్గింపు పేదలక ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరియు కేంద్రఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కీ ధన్యవాదాలు తెలుపుకుంటు పండుగ చేసుకుంటున్న బడుగు బలహీన వర్గ ప్రజలు అని ఆయన వ్యాఖ్యానించడం జరిగింది.

# కుమార్ దేవి అవతారంలో రాజరాజేశ్వరి

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం లో వెలసిన, గ్రామ దేవత శ్రీ బంగారు ఆలయం, ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయం, పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డైట్ వద్ద వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయం, బౌండ్ వీధిలో వెలసిన శ్రీ హను హనుమంతు లక్ష్మణ సీతా కోదండ రామస్వామి, ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయ దాతలుగా చాముండేశ్వరి శ్రీధర్ రెడ్డి, కవిత శ్రీధర్ రెడ్డి, సుబ్రమణ్య రాజు, కృష్ణమ్మ కన్న వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 8 గంటల పని విధానాన్నే కొనసాగించాలి



**గూడూరు, మేజర్‌న్యూస్:** కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న పని గంటల చట్టం విధానాన్నే కొనసాగించాలని, సి.ఐ.టి.యు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య డిమాండ్ చేశారు. బుధవారం సి.ఐ.టి.యు పట్టణ కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో టవర్ క్లాక్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్ట సవరణ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో నిర్ణయం చేయడం అన్యాయమని పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు, నరేంద్ర మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకు నేందుకు 10 నుంచి 13 గంటల పని విధానా న్ని ప్రవేశపెట్టి పని చేయాలని నిబంధనలు పెట్టడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెడికల్ కాలేజీలను, గనులను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని గంటలు పెంపు నిర్ణయానికి ముందు కార్మిక సంఘ ప్రతినిధులతో గాని, ప్రజాసంఘాల నాయకులతో కాని కార్మికులతో కూడా చర్చలు జరప కుండానే క్యాబినెట్ లో బిల్లులను ఆమోదింప చేయడం చాలా అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు ధారా కోటేశ్వరరావు, సి.ఐ.టి.యు నాయకులు పుట్టా శంకరయ్య, ఎస్.డి రఫీ, భూలోక మురళి, ఎన్.వెంకటరమణ, గూ దూరు మణి, శ్రీనివాసులు, ఖాదర్ బాషా, చంద్రమోహన్ వి.భాస్కర్ రెడ్డి, నారాయణ, గోవిందు, బి.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అలంకరణలో శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి దేవి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారండిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ దేవి మూడవరోజు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇదే రీతిలో జిటికండిగ గ్రామ సమీపంలో వెలసి ఉన్నశ్రీ మూలస్థానమ్మ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.



# తల్లిపాల ప్రధాన్యతపై అవగాహన

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిప్పవరప్పాడు నందు "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాన్ని సి.డి.పి.ఓ ఎస్.కె.మహబూబి పాల్గొన్నారు. బుధవారం కార్యక్రమం ప్రారంభం అనంతరం ఆమె మాట్లాడుతూ తల్లి పాలు ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ గుర్తించి బిడ్డకు ఇవ్వాల్సిన ఆవశ్యకతను వివరించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు పట్టాలని సూచించారు.అదే విధంగా "8వ రాష్ట్రీయ పోషణ మాసం" కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెక్టార్ కేంద్రాల్లో నిర్వహించ బడ తాయని ఆమె తెలియజేశారు. స్థూలకాయ నివారణకు – నూనె వినియోగం తగ్గించాలని, బాల్య దశ సంరక్షణ మరియు విద్య – పోషణతో పాటు చదువు అవసరం, శిశు మరియు చిన్న పిల్లల (ఐ.వై.సి.యఫ్) శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు, స్థానికానికి మద్దతు – గ్రామీణ శక్తికి మార్గం పోషణకు మార్గం, డిజిటలైజేషన్ కోసం – సర్వం సమన్వయ చర్యలు మరియు డిజిటలీకరణ ద్వారా సమగ్ర పోషణ బలమైన అడుగని, గర్భిణీలకు బాలింతలకు పసులకు గ్రామాలలోని యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ,ఎం.ఉలక్ష్మి, సిహెచ్.ఓ మేరీ, ఎఎన్ఎమ్ ఆశా వర్కర్లు, , అంగన్వాడి టీచర్లు ప్రసన్న, మంగమ్మ, దిల్షాద్, జయలక్ష్మి, రమణమ్మ, ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**అశోక్‌నగర్‌లో...**

అదే విధంగా పట్టణ పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్‌లో సూపర్ వైజర్ సుజన ఆధ్వర్యంలో శివాలయం వీధి అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషకాహార విలువలు, ఎలాంటి ఆహారం తసుకోవాలి, తల్లి బిడ్డఆరోగ్యం మెరుగు పరచడానికి గల విషయాలను, బిడ్డ ఎదుగుదల గురించి, తల్లి పాలు ప్రాముఖ్యత, పిల్లల్లో ఉబకాయన్ని తగ్గించడానికి ఆరోగ్య కరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి అని కూడా తల్లులకు వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎం , అంగన్వాడీ కార్యకర్త రేవతి, మరియు తల్లులు చక్కగా పాల్గొనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ వరప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ అరుణ అంగన్‌వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి పరకామణిని దోచుకున్న దొంగలను కఠినంగా శిక్షించాలి

- **దీనిపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి**
- **లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తాం**
- **కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు**



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారి పరకామణిలో చోరీలకు పాల్పడ్డ ఓ మతం ఉద్యోగిని కాపాడటానికి నిబంధనలను, చట్టాలను అతిక్రమించిన అప్పటి టీటీడీ లోని పెద్దలు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు తెలిపారు. హిందూ ధర్మానికి వెన్నుముకలా ఉన్న తిరుమల శ్రీవారి ఆలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను ఒక మతం ఉద్యోగి 15 ఏళ్లుగా దోచుకుంటుంటే టీటీడీ విజిలెన్స్ విభాగం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తీరా దొరికిన దొంగని శిక్షించడానికి బదులుగా అతని ఆస్తులను దోచుకున్న గజదొంగల వ్యవహారం ఆలస్యంగా నైనా వెలుగులోకి వచ్చిందని అన్నారు. దీనిపై హైకోర్టు తీవ్రంగా స్పందించిన తర్వాత మంత్రి నారా లోకేష్ ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు వేస్తామని ప్రకటించి నాన్చుడ్ ధోరణి తో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరకామణిలో చోరీలకు పాల్పడ్డ మతం ఉద్యోగి రవికుమార్ తాను చోరీలు చేసింది నిజమేనని ఒప్పుకున్న కారణంగానే ఆయనపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. నిందితుడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోకుండా లోక్ అదాలతో అప్పటి టీటీడీ పెద్దలు, ఒక ఐపీఎస్ అధికారి, ఇతర సిబ్బంది కలిసి కేసులు నమోదు చేసిన విజిలెన్స్ అధికారిపై ఒత్తిడి తెచ్చి రాజీ చేయించడం అత్యంత హేయమైన, దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంలో అప్పటి టీటీడీ పెద్దలు, పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి నిందితుడు శ్రీవారి సొమ్ము కాజేసిన దానిలో కోట్ల రూపాయలు వాటాలు వేసుకుని పంచుకున్నట్లు వస్తున్న ఆరోపణలపై హైకోర్టు ముందుగా స్పందించడం సానుకూల అంశం అన్నారు. ఈ వ్యవహారంలో న్యాయస్థానం స్పందించకుండా ఉండుంటే దోషులు తప్పించుకునే వారని శ్రీవారి భక్తుల సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. తిరుమల పవిత్రతను ప్రశాంతతను పరిరక్షిస్తానని స్వామి వారి ఆస్తులను అక్రమంగా స్వాహా చేసిన వారిని వదిలేది లేదని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగానే ఈ వ్యవహారంలో దోషులను త్వరగా గుర్తించి వారికి జీవితకాలం గుర్తుండేలా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో టీటీడీ పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని గౌడపేరు చిట్టిబాబు స్పష్టం చేశారు. అంతేకాకుండా తిరుపతిలో గతంలో భూ దందాలు, దౌర్జన్యాలు భారీగా జరిగాయని వీటిని పట్టించుకోవాల్సిన కూటమి నేతలు ఆ విషయాన్ని పక్కన పెట్టి కబ్జాదారులతో చేతులు కలిపిన కొందరు తాము కూడా దందాలు చేస్తు దోచుకుంటున్నారని ఆరోపించారు. సీఎం దీనిపై దృష్టి సారించాలని కోరారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు హాజరవుతున్న సీఎం పరకామణిచోరిపై తన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# గిరి బలిజ జీఓ రద్దు చేయాలని తహశీల్దార్‌కి వినతి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గిరి బలిజ జీవో రద్దు చేయాలని శ్రీకాళహస్తి యమ్.ఆర్. ఓ కార్యాలయం నందు శ్రీకాళహస్తి నియోజకవర్గం బలిజసేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ దుమ్ము రాయల్ ఆధ్వర్యంలో యమ్ ఆర్ ఓకి గిరి బలిజ జీఓ రద్దు చేయాలని వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ బలిజసేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ దుమ్ము రాయల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కువసేతం బలిజ కాపు సమూహాలు ఎటువంటి రిజర్వేషన్లు లేక ఇటు రాజకీయంగా అణిచివేతకు గురి కావడం జరుగుతుంది ఈ తరుణంలో ఇలాంటి చిన్న కులాలను బలిజ పేరుతో కలుపుతూ బలిజలను అవమానిస్తున్నారని భావించవలసి వస్తుంది.ఘన మైన చరిత్ర గల బలిజ కులానికి అణగారిన వర్గానికి చెందిన దొమ్మరి కులం వారికి గిరి బలిజ పేరు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రం లోని అన్ని కాపు బలిజ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దొమ్మరి కులం వారికి బలిజ కులం వ్యతిరేకం కాదు వారిని కూడా గౌరవిస్తూ మరొక పేరు సూచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. కావున కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బలిజ సేన సంఘం, బలిజ,కాపు సంఘాలు గిరి బలిజ జీఓ ను రద్దు చేయవలసినదిగా కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియచేసేందుకు సిద్ధంగా ఉన్నం అని తెలుపుతున్నామని చెప్పారు. తరువాత యమ్ ఆర్ ఓ సానుకూలంగా స్పందించి సమస్యనుపై అధికారుల వద్దకు తీసుకొని వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దలు ప్రసాద్, బలిజసేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ దుమ్ము రాయల్), బలిజ నాయకులు భాస్కర్, నరేంద్ర, బలిజ సేన నియోజకవర్గం ఉపధ్యక్షులు రమణ మురళి, బలిజ సేన శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు జాజాల ముని , బలిజసేన పట్టణ ప్రధాన కార్యదర్శి రమణ, అనిల్ , సతీష్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక
































## ముఖ్యమంత్రిని కలసిన కాణిపాకం ఆలయ నూతన ట్రస్టు బోర్డు ఛైర్మెన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామివారి తీర్థప్రసాదాలు జ్ఞాపికలను బుధ వారం ఉదయం అందజేసిన ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే నియమితులైన దేవస్థానం నూతన చైర్మన్ సురేంద్రబాబు (మణి నాయుడు) విజయ వాడలోని అసెంబ్లీ చాంబర్ నందు కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకా రంతో కాణిపాకం దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వేద పండితులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌కు తుడా చైర్మన్ ఘనంగా స్వాగతం

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీవారి బ్రహ్మోత్స వాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలసి ప్రత్యేక హెలికాప్టర్లో తిరుపతికి విచ్చేసిన యువ నాయకులు మంత్రి నారా లోకేష్‌కి తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు.



## మంత్రి నారా లోకేష్‌కు తాతయ్యగుంట గంగమ్మ గుడిచైర్మన్ ఘన స్వాగతం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు తాజ్ హెూటల్ వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్ద బుధవారం తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ నైనర్ మహేష్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఆయనతో పాటు పలు వురు ప్రజాప్రతినిధులు మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి తిరుమలకు బయలుదేరి వెళ్లారు.

## సుగుణమ్మను ఆహ్వానించిన వేషాలమ్మ గుడి నిర్వాహకులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** దేవి శరవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వేషాలమ్మ దేవీ నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని బుధవారం వేషాలమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొ రేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ ను ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బండారి బాలసుబ్రమణ్యంరెడ్డి, రామ్మూర్తిరాయల్, టిడిపి తిరుపతి పార్లమెంటు అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి చెంబకూరు రాజయ్య, రమణ, టిడిపి మహిళా నాయకురాలు ఉన్నారు.



## వ్యాపారస్తులకు ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుటకు లోక్ కల్యాణ్ మేళ

**కుప్పం, మేజర్‌న్యూస్:** వీధి వ్యాపారుల సంక్షేమం కోసం, వ్యాపారస్తులకు ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుటకు'లోక్ కల్యాణ్' మేళ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు వీధి చిరు వ్యాపారస్తుల వారికి "లోక్ కళ్యాణ మేళ" ద్వారా వారి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచుటకు, డిజిటల్ లావాదేవీల వ్యవహారాలపై బ్యాంక్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ద్వారా ఈనెల 26 శుక్రవారం ఉదయం 10.30 గంట లకు కుప్పం పురపాలక సంఘ కౌన్సిల్ హాలు నందు అవగాహన సదస్సులు నిర్వహించబడును అని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు అందరూ ఆహ్వానితులే అన్నారు. ఈ "లోక్ కళ్యాణ మేళ" ప్రత్యేకతలు 1)- వీధి విక్రయదారులకు ఐడి కార్డు పంపిణీని చేయడం, 2)- 2.0 పథకం కింద కొత్త దరఖాస్తుల స్వీకరించుట. 3)- ఇప్పటికే మంజూరు చేయబడిన దరఖాస్తుల రుణ పంపిణీని సులభతరం చేయడం. 4)- బ్యాంకు తిరిగి పంపిన కేటగిరీ కింద యుఎల్‌బి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాసెస్ చేయించడం. 5)- లోన్ మంజూరు కోసం బ్యాంకుల వద్ద పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ప్రాసెస్ చేయించడం. 6)- లబ్ధిదారులకు డిజిటల్ ఆన్ బోర్డింగ్ అవగాహన కల్పించడం. 7)- ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ సమన్వయంతో వీధి ఆహార విక్రేత లబ్దిదారులకు శిక్షణను నిర్వహణ. 8)- సామాజిక ఆర్థిక ప్రొఫైలింగ్ చేపట్టడం మరియు తొలగించబడిన లబ్ధిదారులు వారి కుటుంబాలకు లోన్ మంజూరు చేయించడం వంటి అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.



## తిరుపతికి చేరుకున్న భారత ఉపరాష్ట్రపతి







**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాలలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ బుధవారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో చేరుకున్నారు. ఉపరాష్ట్రపతికి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ఎయిర్పోర్ట్ అధికారితో పాటు అనంతపురం రేంజ్ డీఐజీ, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఉపరాష్ట్రపతి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని, బ్రహ్మోత్సవ వాహన సేవలో పాల్గొననున్నారు.









## ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు







**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటన నిమిత్తం బుధవారం సాయంత్రం తాజ్ హెూటల్ వెనుక ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌కి ఘన స్వాగతం లభించింది. ఎవి.రాజమౌళి సెక్రటరీ, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశ, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, చంద్రగిరి, పూతలపట్టు ఎమ్మెల్యే లు ఆరని శ్రీనివాసులు, పులివర్తి నాని, మురళి మోహన్, రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ హరి ప్రసాద్, ఏపీ గ్రీనింగ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, శాప్‌చైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, తదితర అధికారు లు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి వర్యులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ముఖ్యమంత్రి హెలి ప్యాడ్ వెలుపల కార్యకర్తలు, ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన తిరుమలకు బయలుదేరి వెళ్లారు.







# సేవా ధ్యేయం కావాలి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి నేతృత్వంలో నిర్వహించారు. మంగళవారం కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎస్వీయూ ఆచార్య దామోదరం, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ దేవేంద్ర ముఖ్యఅతులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిలో ఆచార్య దామోదరం మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు, సామాజిక అవసరాలు సమస్యలు పరిష్కరిస్తూ సేవే ధ్యేయంగా మెలగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల పచ్చదనం, పరిశుభ్రత సుందరీకరణలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలను అభినందించి, క్రమశిక్షణ స్వయంకృషి రెండింటిని అలవర్చుకోవడానికి విద్యార్థి దశలో ఇది చక్కని వేదికని తెలిపారు. ఎస్బిఐ బ్యాంక్ చైర్మన్ దేవేంద్ర విద్యార్థిని ఉద్దేశిస్తూ చక్కని వ్యక్తిత్వాన్ని సమాజ సేవ పట్ల అంతర్గత భావాలను అభివృద్ధి చేసుకుంటూ సమాజానికి మన వంతు సేవ చేయాలని సామాజిక బాధ్యత పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ అధ్యాపకులు డా. శారద, డా.రాజేంద్రప్రసాద్, హాస్టల్ వార్డెన్ డా. స్నేహలత,డా.జయమ్మ, పాల్గొన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు బహుమతులు జ్ఞాపకతో అందజేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు

# రాహుల్ జన్మదిన వేడుకలు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్...** ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన వేడుకలను ఎస్ఆర్ పురం మండలం ఆరిమాని గంగమ్మ గుడి వద్ద మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు సింగల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఆరిమాని గంగమ్మ గుడి వద్ద ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తనయుడు డాక్టర్ రాహుల్ జన్మదిన సందర్భంగా ఆరిమానీ గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గంగమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి టపాకాయలు పేలుస్తూ బ్యాండ్ వాయిద్యాలు నడుమ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జలంధర్ నాయుడు హిమాచల పతి రెడ్డి సిద్దయ్య శెట్టి మాజీ ఎంపిటిసి వెంకటరమణ, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, పుల్లూరు బాబు,మాజీ సర్పంచ్ కుప్పయ్య జీవన్ రెడ్డి దొరస్వామి నాయుడు,శ్రీహరి రెడ్డి , ఉమాపతి రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి మాజీ సర్పంచ్



మనీ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఢిల్లీ లోకయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగంశెట్టి సుబ్బరామయ్యకు సత్కారం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** బెంగళూరులో ఒక ప్రముఖ టీవీ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్యను కర్ణాటక రాష్ట్ర మంత్రితో పాటు ఆ టీవీ మేనేజింగ్ డైరెక్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక సుమన్ టీవీ డైరెక్టర్, సీఎం ఓ కిరణ్ సింగంశెట్టి కూడా పాల్గొన్నారు.







## మండల స్థాయిలో సచివాలయ సిబ్బందికి

# పి4పై అవగాహన సదస్సు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలంలో పనిచేస్తున్న మండల స్థాయి అధికారులకు మరియు సచివాలయ సిబ్బందికి పి ఫోర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీడీవో చంద్రమౌళి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి4 పై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


**నగరి మేజర్ న్యూస్** నగరి డిస్ట్రిక్ట్ మలేరియా ఆఫీసర్ వేణుగోపాల్ నగరి పురపాలక సంఘం కమిషనర్ శ్రీ కృష్ణారెడ్డి ని కలవడం జరిగినది. సదరు సమావేశం నందు పట్టణ పరిధి యందు మలేరియా, డెంగు, మరియు చికెన్ గునియా వ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు గురించి చర్చించడం జరిగినది. సదరు కార్యక్రమంలో పురపాలక పరిధి లోని కాలి నివాసపు ప్రదేశంలో నీళ్లు నిలవడం వలన దోమలు ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతుందని, వాటిని నిషేధించడానికి తగు జాగ్రత్తలు తీసుకోవడం,



తరచు దోమ నివారణ చర్యలు చేపట్టడం, పట్టణ పరిధి యందు గల ప్రైవేటు ఆసుపత్రులు వారు ఏదైనా జ్వరం కేసులు నమోదైతే వెంటనే ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్కు గాని ఏరియా హాస్పిటల్కు గానీ తెలియజేయ వలసినదిగా సూచించడం, వ్యక్తిగత శుభ్రత, దోమల నివారణ, జ్వరం గురించి పుర ప్రజల యందు అవగాహన కల్పించడం వంటిఅంశాలపై చర్చించడం జరిగినది. సదరు సమావేశం యందు పురపాలక సంఘ శానిటరీ ఇన్స్పెక్టర్ కె.జి. పురుషోత్తం , జిల్లా స్థాయి సబ్ యూనిట్ ఆఫీసర్ శివ సుబ్రహ్మణ్యం , నగరి సబ్ యూనిట్ ఆఫీసర్ శివముని హెల్త్ అసిస్టెంట్ బాలాజీ పాల్గొన్నారు.

## శ్రీబాలా త్రిపుర సుందరి అలంకారంలో శ్రీ ఆరిమాను గంగమ్మ

**ఎస్ఆర్పురం, మేజర్న్యూస్:** శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారంలో గంగమ్మ భక్తులకు దర్శన భాగ్యం ఇచ్చారు. మండలంలోని ఆరు మాకుల పల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆరి మాను గంగమ్మకు బుధవారం నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు తరువాత అమ్మవారికి పుష్ప వాహన సేవ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా రామకృష్ణాపురం గ్రామస్తులు శ్రీ శ్రీమతి బుజ్జమ్మ మునిస్వామి నాయుడు ధనంజయ నాయుడు దేవరాజు నాయుడు వ్యవహరించారు వీరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెంకట్ రాయులు సింగల్ విండో చైర్మన్ నిరంజన్ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి నోమేశ్వర్ రెడ్డి ఉమాపతి రెడ్డి జలంధర్ నాయుడు సిద్దయ్య శెట్టి హేమాద్రి యాదవ్ భక్తులు పాల్గొన్నారు.



## ఉచిత అంబులెన్స్ సర్వీస్

**పలమనేరు మేజర్ న్యూస్** పలమనేరు లయన్ క్లబ్ వారు నిర్వహిస్తున్న అంబులెన్స్ సౌకర్యం నెల రోజులుగా ఎఫ్ సి ఇన్స్పెక్షన్ కారణంగా వాడకలో లేదు. బుధవారం నుండి ఉచిత రవాణా అంబులెన్స్ సౌకర్యం కలదు. ఈ వాహనానికి బాడుగ లేదు. డ్రైవర్ బత, డీజల్ భరించుకొనవలెను. ప్రజలకు ఎవరికైనా అవసరం పడితే రాచమడుగు సత్య ప్రకాష్ కు 9848576544 నెంబర్ ను సంప్రదించాలన్నారు. ఈ వాహనం చిత్తూరు, వేలూరు, తిరుపతి, కుప్పం, బెంగళూరు, తదితర ప్రాంతాలకు తీసుకు వెళ్ళవచ్చును. ఈ వాహనంలో ఆక్సిజన్ సౌకర్యం కూడా కలదు. కావున ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని అత్యవసర సమయంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## విద్యార్థులకు బాసటగా విద్యార్థి సంఘాలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఎస్వీయూలో ఎట్టకేలకు పీజీసెట్-2025 ప్రక్రియ ప్రారంభమైంది. దీంతో బుధవారం వర్సిటీలో సీటు పొందిన పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులతో వర్సిటీ కళకళలాడింది. ఇందులో భాగంగా నూతన విద్యార్థులు విద్యార్థి సంఘాలు సహాయ సహకారాలు అందించాయి. రాయలసీమలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన విదార్థులకు విద్యార్థి సంఘాలు చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. వర్సిటీ అధికారులు కనీసం హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలనే కనీస జ్ఞానం లేకపోయినా ఆ బాధ్యతను విద్యార్థి సంఘాలు చేపట్టి నూతన విద్యార్థులకు బాసటగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వర్సిటీల కోర్డినేట్ అశోక్ మాట్లాడుతూ వర్సిటీలో పీజీసెట్-2025 ప్రవేశాలు ప్రారంభమయ్యాయని, నూతన విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా కౌంటర్లు నిర్వహించి వర్సిటీలో నూతన ప్రవేశాలు పొందుతున్న విద్యార్థులకు సహకరిస్తున్నామని తెలిపారు.



## నేడు మెగా వైద్య శిబిరం

**మహిళలు సద్వినియోగం చేసుకోండి... మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అరుణ**

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** స్వస్త్ నారి సశక్తి పరివార్ అబియాన్" మహిళల ఆరోగ్యం కోసం స్పెషల్ మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లుగా చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అరుణ తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో (సామాజిక ఆరోగ్య కేంద్రం) ఉదయం 10 గంటలకు పులివర్తి సుధా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆమె తెలిపారు. చంద్రగిరి పరిసర ప్రాంతాల్లోని ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలు విచ్చేసి వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## డాక్టరేట్ ప్రధానం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని రాజారామ్ హిమనికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ కాత్యాయిని మార్గదర్శకత్వంతో "స్టార్ట్ అప్ ఇండియా పాలసీ అండ్ విమెన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్మెంట్ అనే అంశంపై వర్సిటీకి పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఇందుకుగాను డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థినికి రీసెర్చ్ గైడ్ ప్రొఫెసర్ జె.కాత్యాయనీ పలువురు ఆచార్యులు, పరిశోధకులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## బోయకొండ గంగమ్మ దర్శించుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు



**పుంగనూరు మేజర్‌న్యూస్:** దసరా ఉత్సవాల్లో భాగంగా బోయకొండ గంగమ్మను జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడు బుధవారం దర్శించుకున్నారు. ఆయన్ను మర్యాద పూర్వకంగా ఈ ఓ ఏకాంబరం ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ మదాస్ లోకేష్, చౌడేపల్లి బిజెపి మండల అధ్యక్షులు మనోహర్ పుంగనూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు యం జగదీష్ రాజు, చిత్తూరు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పెద్దమటం బాబు, అరవపల్లి వెంకటరెడ్డి, చంద్రశేఖర్ రాజు, దిలీప్, సుబ్రమణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన డప్పు కళాకారులకు ధ్రువీకరణ పత్రాలు జారీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** డప్పు కళాకారుల ధ్రువీకరణ పత్రం కొరకు కుప్పం ఎమ్మార్వో ను కలిసి ఎమ్మార్పీఎస్ నాయకులు అర్జీలు సమర్పించారు. స్థానికంగా డప్పు కళాకారులు తమ కళారంగాన్ని కొనసాగించడానికి ప్రభుత్వ గుర్తింపు అవసరమని కోరుతూ డీకే పల్లి ఎస్సీ కాలనీ ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి తాసిల్దార్ కి అర్జీలు సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు రాజ్ కుమార్, మురుగేష్ సంయుక్తంగా మాట్లాడుతూ డప్పు మన సంప్రదాయ జానపద కళ. పల్లెల్లో, పండుగల్లో, వేడుకల్లో డప్పు వినిపించకుండా జరగదని చెప్పవచ్చు.

అయితే ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు పొందాలంటే అధికారిక ధ్రువీకరణ అవసరం ఉందన్నారు. అందుకే బుధవారం తామందరూ కలిసి తాసిల్దార్ కి అర్జీ సమర్పించాము అని తెలిపారు. అనంతరం తాసిల్దార్ ఈ అర్జీలను స్వీకరించి, సంబంధిత శాఖల ద్వారా సమగ్ర పరిశీలన జరిపి, అర్హులైన కళాకారులకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీకేపల్లి ఎస్సీ కాలనీ మునికృష్ణ, మునియప్ప, రామప్ప, నరసింహులు, నాగప్ప, జైపాల్, అల్లప్ప, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత పరిరక్షణే అతి ముఖ్య ప్రాధాన్యం

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**దేశవ్యాప్తంగా రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాలు**
**స్వామివారి సేవకులు అతి పెద్ద సంపద**
**అన్నప్రసాదాలను అన్ని టిటిడి ఆలయాల్లో అందించేందుకు చర్యలు**
**తిరుమల కొండల పచ్చదనం 80% పెరిగింది**





**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల పవిత్రత, పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం, బుధవారం సాయంత్రం రంగనాయకుల మండపం నుండి భక్తులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రిగా పట్టు వస్త్రాలు సమర్పించే అరుదైన అవకాశం స్వామివారు పలుమార్లు ప్రసాదించారన్నారు. అలిపిరి ఘటనలో నా ప్రాణాలను రక్షించడం కూడా ఆయన సంకల్పమేనని నేను గాఢంగా విశ్వసిస్తున్నానని అన్నారు. అన్నప్రసాదంపై మాట్లాడుతూ, దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం దివంగత ఎన్.టి.రామారావు ప్రారంభించిన ఈ సత్కార్యం నేడు అనేక రెట్లు విస్తరించి, ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాదం అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ సేవను అన్ని టిటిడి ఆలయాలకు విస్తరించాలని టిటిడి చైర్మన్, బోర్డు సభ్యులు, అధికారులను ఆయన కోరారు. శ్రీవాణి ట్రస్ట్ ఇప్పటివరకు రూ.2,038 కోట్లు విరాళాలు అందిందని, అందులో రూ.837 కోట్లు ఆలయ నిర్మాణానికి ఖర్చు చేశారు. రూ.200 కోట్లకుపైగా వడ్డీ రూపంలో కూడా వచ్చాయన్నారు. ఐదు వేల ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 29 రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని, వివిధ దేశాల్లో శ్రీవారి భక్తులు అధికంగా ఉండే ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించాలని సూచించారు. శ్రీవారిని ప్రపంచ వ్యాప్తంగా ఆరాధించే అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని, దీనికి దాతలు విస్తృతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తనకు ప్రాణభిక్ష పెట్టిన రోజునే ఎస్వి ప్రాణదాన ట్రస్టు టిటిడిలో ప్రారంభించామని గుర్తుచేశారు.

ఇప్పటివరకు రూ.709 కోట్లు ఈ ట్రస్టుకు విరాళంగా వచ్చాయన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా పేదలకు, అవసరమైన రోగులకు వైద్య సహాయంగా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో వైద్య సౌకర్యాలను అభివృద్ధి చేయాలని టిటిడిని కోరారు. స్వామివారి సేవకుల సేవలను కొనియాడుతూ స్వామివారి సేవకులు స్వామివారి నిజమైన సంపద అని, తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరించాల్సిన బాధ్యత వారిదేనన్నారు. 2000 సంవత్సరంలో ప్రారంభమైన ఈ సేవలో ఇప్పటివరకు 17 లక్షల సేవకులు12 లక్షల మహిళలు, 5 లక్షల పురుషులుతిరుమల చేరే భక్తులకు అద్భుతమైన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యవంతంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షించారు. ఇందుకోసం టిటిడి అన్నప్రసాదం, ఆలయ నిర్మాణం, ప్రాణదానం, స్వామివారి సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, రాష్ట్ర హెచ్ఆర్డి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పలువురు ఎమ్మెల్యేలు, టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, పలువురు బోర్డు సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** నూతనంగా పదవి దక్కించుకున్న నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్,సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్ జన్మదిన సందర్భంగా మండలంలోని జనసేన నాయకులు హృదయ పూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. నాయుడుపేటలోని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మల్లాం విజయ్, నాయకులు భాను, జనసేన పార్టీ మండల యువ నాయకులు శ్రీపతి ఉపేంద్ర పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులపై ప్రభుత్వం మౌనం తగదు




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రభుత్వం మౌనం వహించడం సరికాదని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జగన్నాథం, ఉపాధ్యాయవాణి సంపాదకవర్గ సభ్యుడు జి.గురు ప్రసాద్, డివిజనల్ కన్వీనర్ సి.వాసు పేర్కొన్నారు. ఎస్టియు భవన్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం గడుస్తున్న ఉపాధ్యాయ సమస్యలను ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును విస్మరించి, మౌనం వహించడం సరికాదన్నారు. 12వ పిఆర్సి గడువు దాటి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఇప్పటికి కమిటీ నియామకంపై గాని, మధ్యంతర భృతి ప్రకటన విషయంలో ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా 11వ పిఆర్సి బకాయిల విషయంలోనూ, డిఎ బకాయిల విషయంలోనూ స్పందన లేదన్నారు. నాలుగు డిఏలు పెండింగులో ఉంటే దసరాకు కనీసం రెండు డిఏలు ప్రకటిస్తారని ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఆ దిశగా చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి బోధనకే పరిమితం చేయాలనీ, బోధనేతర పనులు ఉపాధ్యాయులపై మోపే విధానానికి స్వస్తి పలకాలన్నారు. లేనిపక్షంలో అక్టోబర్ 7న రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయవాడలో నిరసన చేపడతామని హెచ్చరించారు.